స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ- 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 133 * హైద్రాబాద్ 21-5-1963 మంగళవారము * 4 పేజీలు 7 నయాపైసలు

మెక్నామరా, కెనెడీలతో టి. టి. కె. చర్చలు

వాషింగ్టన్, మే 20

భారతదేశానికి అమెరికా సైనిక సహాయ సంపత్తిని గురించి భారత ప్రభుత్వ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు అమెరికా రక్షణ కార్యదర్శి రాబర్టు మెక్నామరాతో చర్చలు జరిపారు. జాతీయ భద్రతా వ్యవహారాలపై అమెరికా అధ్యక్షుని ప్రత్యేక సహాయకుడు మేజర్ జార్జి బండీతో కూడా ఆయన సంప్రదించారు. నేటి రాత్రి ఆయన అధ్యక్షుడు కెనెడీని కలిసి మాట్లాడుతారు. నిన్న భారత విదేశాంగశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయి అమెరికా స్టేట్ శాఖ ఉన్నతాధికారులు ఆవరల్ హారిమన్, ఫిలిప్ టాల్బాట్‌లతో చర్చించారు.

502 మంది భారత సైనికుల అప్పగింత

న్యూఢిల్లీ, మే 20

నేఫాలోని కామేంగ్ సరిహద్దు డివిజన్‌కు చెందిన బుమ్‌లావద్ద నేటి ఉదయము 493 మంది భారత యుద్ధఖైదీలను చైనావారు భారత రెడ్‌క్రాస్ సంస్థకు అప్పగించారు. ఈ అప్పగించబడిన వారిలో 6 గురు గాయపడి జబ్బుగా ఉన్నవారుకూడా ఉన్నారు. ఈ సైనికులలోతా పంజాబ్, రాజపుతానా రెజిమెంట్లకు, గుర్ఖా రైఫిల్స్ దళానికి, గర్వాల్ రైఫిల్స్‌కు చెందినవారు, ఇంజనీర్లు, పదాతిదళ్లారు. అస్సాం రైఫిల్స్‌కుచెందిన ముగ్గురు నల్గురు కూడా నేడు అప్పగించబడ్డారు. కాగా నేడు మొత్తం 502 మంది భారత యుద్ధఖైదీలు అప్పగించబడినట్లయింది.

చైనాదురాక్రమణను సమర్థిస్తూ పాక్ దురాక్రమణపైచిల?

కాశ్మీర్ సమస్య:

మధ్యవర్తిత్వానికి జిఫ్రుల్లాసానుకూల్యం

పాక్‌కు చైనా దురాక్రమణ భీతిలేదని వెల్లడి

వాషింగ్టన్, మే 20

కాశ్మీరు సమస్యపై ఇండియాలో గల వివాదం గురించి మూడవపక్షం మధ్యవర్తిత్వాన్ని ఆమోదించడానికి పాకిస్తాన్ ఇష్టపడుతున్నదా అన్న ప్రశ్నకు పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ సానుకూలముగా సమాధానమిచ్చారు.

ఇక్కడొక టెలివిజన్ ఇంటర్వ్యూలో జఫ్రుల్లాఖాన్ మాట్లాడుతూఅన్నారు. చైనాతోగల సరిహద్దు సమస్యను పాకిస్తాన్ స్నేహపూర్వకంగా పరిష్కారం చేసుకోవడంవల్ల చైనా దురాక్రమణ జరుపుతుందన్న భయం తమకేమీలేదని ఆయన అన్నారు.

కాశ్మీరు వివాదాన్ని ప్రపంచ న్యాయస్థానానికి నివేదించడానికి పాకిస్తాన్ అంగీకరిస్తుందా అన్న ప్రశ్నకు కాశ్మీరు ఇండియాకు చెందాలా లేక పాకిస్తాన్‌కు చెందాలా అన్న సమస్యను ప్రపంచ న్యాయస్థానం నిర్ణయించజాలదని, కాని ఐక్యరాజ్యసమితితత్సంబంధంగా తైకొన్న తీర్మానాలను ఆ ఉభయదేశాలు ఎంతవరకు అమలు పరచాయో అన్న విషయాన్నిబట్టి నిర్ణయించేస్తే పాకిస్తాన్ అంగీకరించగలదని జఫ్రుల్లాఖాన్ అన్నారు.

చైనా దురాక్రమణదారు కాదా అన్న ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ "ఇండియాపై చైనా దురాక్రమణ జరిపిందా లేదా అన్న విషయాన్ని అభిప్రాయాలద్వారా కాకుండా, వాస్తవిక విషయాల ఆధారంగానూ, ఉభయ పార్టీల వాదాలను నిర్మాణాత్మకంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయించాలి" అన్నారాయన.

సమష్టి రక్షణ వ్యవస్థ ఏర్పాటుచేసుకోవాలన్న అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రతిపాదనను ప్రధాన మంత్రి నెహ్రూ తిరస్కరించిన కారణగానే చైనాతో సరిహద్దు ఒప్పందం చేసుకోవడానికి పాకిస్తాన్ సంప్రదింపులు జరిపినట్లు జఫ్రుల్లాఖాన్ సూచించారు.

చైనాతో ఒప్పందం చేసుకున్న తర్వాత కూడా పశ్చిమ రాజ్యాలకు తాను మిత్రదేశంగా పాకిస్తాన్ ఇంకనూ భావిస్తున్నదా అన్న ప్రశ్నకు జఫ్రుల్లాసమాధానమిస్తూ సీటో, సెంటో కూటముల రెంటిలోనూ పాకిస్తాన్‌కు సభ్యత్వం ఉంది) కట్టుబాట్లను పాకిస్తాన్ ఉల్లంఘించలేదన్నారు.

ప్రస్తుతపు యుద్ధవిరమణరేఖ ప్రాతిపదికపై కాశ్మీరు సమస్యను పరిష్కరించుకోవడానికి పాకిస్తాన్ అంగీకరించజాలదని జఫ్రుల్లాఖాన్ అన్నారు.

తిమింగిలాల వాతబడి 22 మంది మృతి

మనిలా, మే 20

నలభై రెండుమంది ప్రయాణం చేస్తున్న ఒకబోటు తూర్పుల్యాజాన్ తీరసముద్రంలో తలక్రిందులైన ప్రమాదంలో తిమింగిలాల వాతబడి 22మంది చనిపోయినట్లు తెలుస్తున్నది.

చనిపోయిన వారిలో ఎక్కువమంది పిల్లలనిరూడా తెలుస్తున్నది. సముద్రములో బోటుమునిగినందున బోటులో ఉన్నవారంతా మూడురోజులపాటు తిమింగిలాలతో పోరాడి 15 మంది మాత్రం బ్రతికి బైటపడ్డారు. చలి గాడ్పులవల్ల కూడా కొందరు చనిపోయారట.

మనిలాకు ఆగ్నేయంగా వందమైళ్ల దూరానగల బొమాలిగ్ ద్వీపంమీద ఒక ఉత్సవానికివెళ్ళి తిరిగి వస్తుండగా బోటుతలక్రిందులైంది. దాదాపు 20 తిమింగిలాలు బోటునుండి సముద్రంలో పడిపోయిన వారిచుట్టూచేరి వేధించుకు తిన్నాయి.

సుకర్నో ఇండోనీషియాకు యావజ్జీవఅధ్యక్షుడుగా నియామకం

జకార్తా, మే 20

ఇండోనీషియాకు డాక్టరు సుకర్నో యావజ్జీవ అధ్యక్షుడుగా నేడు బాండుంగులో జరిగిన ఒక ఉత్సవములో నియమింపబడ్డాడు. డాక్టరు సుకర్నో వయస్సు 61 సంవత్సరాలు. 1945వ సంవత్సరంనుండి ఆయన ఇండోనీషియాకు అధ్యక్షుడుగా ఉన్నారు.

జీవితాంతంవరకు ఇండోనీషియాకు అధ్యక్షుడుగా డాక్టరు సుకర్నోయే ఉండాలన్న ఏకగ్రీవ తీర్మానాన్ని ప్రస్తుతము బాండుంగులో సమావేశమవుతున్న ఇండోనీషియా విధాన నిర్ణాయక సంస్థ పీపుల్స్ కాంగ్రెసు ఆమోదించిన విషయం మాపాఠకులకు విదితమే. నేడు బాండుంగుకు బయలుదేరనున్న సుకర్నోకు ఈ తీర్మానము అందజేయబడుతుంది. ఈ గౌరవ తీర్మానాన్ని పెరుల్‌సలే శ్రీ సుకర్నోకు అందజేశారు.

నాలుగు రోజులపాటు జరిగిన సమావేశం అనంతరం సలే ఇక్కడికి విచ్చేశారు. అట్టి తీర్మానాన్ని 425 మంది కాంగ్రెసు సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదించారని ఆయన సుకర్నోకు చెప్పారు.

రోషన్‌ఖానం కేసు:

దాదాపు 34 గంటలు ముద్దాయిలతో ఉన్న టాక్సీడ్రయివర్ చాంద్ మియా వాఙ్మూలం

హైద్రాబాద్, మే 20

రోషన్‌ఖానం అపహరణకేసు నిందితులైదుగురి విచారణ నేడు క్రిక్కిరిసిన కోర్టుహాలులో మూడవ నగర మేజిస్ట్రేటు శ్రీ యాదగిరిరావు సమక్షాన ప్రారంభమైంది. కేసులో ప్రధానసాక్షి టాక్సీడ్రయివరు చాంద్ మియారు నేడు విచారించారు.

నేడు కోర్టు విచారణలో టాక్సీడ్రయివరు చాంద్‌మియా తెలియచేసిన వివరాలు ఇవి:

రహిమతలీ అను నాతని భార్య హైదరాబాదులోనుండి చెందిన టాక్సీని చాంద్‌మియా ఆరుసెలలుగా నడుపుతూడాడు. మామూలుగా మైలుకు 8 అణాలు వసూలుచేసి 6 అణాలు యాజమానురాలికి యిస్తుంటాడు. టాక్సీ అద్దాయం తెక్కలు ఆతనివద్ద గానియజమానురాలివద్దగాని ఉండడం అలవాటులేదు. కేసు ముద్దాయీ అలీ పహిల్వాను, చాంద్‌మియా ఒకే తాలింఖానాలో కుస్తీ నేర్చుకుంటున్నందున ఇద్దరికీ పరిచయం ఉంది. మార్చి 11వ తేదీ ఉదయం 11 గంటలకు అలీ పహిల్వాన్ మిగిలిన ముగ్గురు ముద్దాయిలు కైజర్, మొయిన్, సర్వర్‌లతో అసఫ్‌జాహీ టాక్సీ స్టాండుకువచ్చి చాంద్‌మియారు మిగిలిన వారిని పరిచయంచేసి టాక్సీ కుదుర్చుకున్నారు. వెంటనే హుసేన్ సాగర్ టాంక్‌బండ్‌వద్ద కల్లు కాంపౌండుకు వెళ్లారు. అలీ అక్కడిదిగి మళ్ళీ మధ్యాహ్నం 2 గంటలకు తిరిగి వచ్చి టాక్సీలో బోస్ ఖానా (గోషామహల్)కు పోయి ఒక సైకిల్ మరమ్మతు షాపు దగ్గర టాక్సీని ఆపారు. కైజర్, అలీలు టాక్సీ దిగి ఎక్కడికో వెళ్ళి-మూడోవ్యక్తి సర్వర్ మాత్రం టాక్సీలోనే ఉన్నాడు-మళ్ళీ 5 గంటలకు తిరిగివచ్చారు. దగ్గరి దేవాలయం పద్దకు టాక్సీని తీసుకపోయి ఆపించారు. ఒక రక్కడ దిగిపోయారు. 7 గంటలకు కైజర్ టాక్సీని కాచిగూడాకుపోనిచ్చి ఒకచోట ఆపించాడు. అతి మొయిన్ యిల్లు అని చెప్పారు. అక్కడికి భోజనాలు

(చివరపేజీ చూడుడు)

కాశ్మీర్ సమస్య ఏదోపరిష్కారంచేసుకోండని సలహాలిచ్చేవారి వైఖరికి శ్రీమీనన్ విమర్శ

బొంబాయి, మే 20

భారతదేశంలో కాశ్మీరు లీనీకరణ సమస్యను తిరుగతోడితే మళ్లీ అన్ని సంస్థానాల లీనీకరణనూ తిరుగతోడవలసివచ్చే ప్రమాదము ఉండవచ్చుననీ మత ప్రాతిపదికపై కాశ్మీరును పాకిస్తాన్‌కు ధారాదత్తంచేస్తే ఇండియాలో ఇతరత్రా ఉన్న హిందువులు ముస్లిములమధ్య కల్లోలాలకు దారితీయడం సంభవమనీ మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ హెచ్చరించారు. కాగా ఈ రెండు సూచనలూ భారత సమైక్యతా సార్వభౌమాధిపత్యాలకు భంగకరం కావున ప్రమాదకారులని ఆయన అన్నారు.

సిటిజన్స్ కమిటీ అధ్వర్యాన జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ కృష్ణమీనన్ కాశ్మీరు సమస్యవ్యవహారంలో యిండియా- పాకిస్తాన్‌లు తప్ప మూడో పక్షం అంటూ ఏదీ లేదన్నారు.

ఒకచెప్పలేనా ఉపద్రవాన్ని భారతదేశం ఎదుర్కొంటున్నందున ఇదే సమయంలో పాకిస్తాన్‌తో కూడా ఉపద్రవం ఎదురైనప్పుడు ఇప్పజూస్తూ కాశ్మీరు సమస్యపై ఏదోరాజీకి రావలసిందని సలహాలిచ్చే వారిని శ్రీ మీనన్ విమర్శించారు. వారివాదం స్వవచనవ్యాఘాతంతో కూడినదంటూ అటు చైనా దురాక్రమణ తత్వాన్ని నిరసించి యీ సలహాదారులు పాకిస్తాన్ జరిపిన కాశ్మీరు దురాక్రమణను సహించాలని సూచించడమేమిటో అర్థము కాజాలదన్నారు.

కాశ్మీరు వ్యవహారంలో ఇక కుండైనా అమెరికా, బ్రిటన్లు జోక్యం తీసుకోవద్దని శ్రీకృష్ణమీనన్ కోరారు. బెర్లిన్ తదితర సమస్యలను తాము పరిష్కారము చేసుకోజాలమని వారు పాకిస్తానుతో పరిష్కారావశ్యకతను ఇండియాకు ప్రబోధించడమేమటని శ్రీ మీనన్ అన్నారు.

ఇంతవరకూ ఒక్కసారయినా ఎన్నికలకు నోచుకోని పాకిస్తాను కాశ్మీరులో ప్లెబిసైట్ నిర్వహించాలని సూచించడము హాస్యాస్పదమని కూడా శ్రీ మీనన్ ముదలించారు. పాకిస్తాన్ పాశ్చాత్యరాజ్యాల స్నేహదేశం పాశ్చాత్య రాజ్యాల సహాయాన్ని పొందుతున్నది. పాశ్చాత్య రాజ్యాలు కమ్యూనిజానికి బద్ధశత్రువులు. అయితే ఇప్పుడీ పాకిస్తాన్ కమ్యూనిస్టు చైనాతో ఎలా చేతులు కలుపుతున్నదని శ్రీ మీనన్ ప్రశ్నించారు. ఈ పరిస్థితులోల్లో పాకిస్తాన్‌తో ఏదో పరిష్కారం కుదుర్చుకోవడం ఒక దురాక్రమణను నిరసించి మరో దురాక్రమణను సహించుమనడమేననీ ఏదో ఒత్తిడి ద్వారా ఒకపరిష్కారం లభింపజేయ చూడడమే ననీ శ్రీ మీనన్ పేర్కొన్నారు.

దేశీయ జలమార్గాలలో రవాణా సర్వీసులు

జాతీయంచేసే తలంపు లేదని ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, మే 20

దేశీయ జలమార్గాల రవాణా సర్వీసులను జాతీయం చేయాలని కేంద్ర ప్రభుత్వము తలపెట్టడంలేదని కేంద్ర రవాణాశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ప్రభుత్వం యీ రవాణా సర్వీసులను దళవారీగా జాతీయం చేయనున్నదని ఇటీవల కొన్ని పత్రికలలో వార్తలు ప్రచురింపబడ్డాయి. అసలు విషయం ఏమంటే, నాటుపడవలను నడిపేవారల సహకార సంఘాలను ఏర్పరచి, వీలైనంత త్వరలో వారు నాటుపడవలకుబదులు పెద్దరకం మరపడవలను నడిపేటట్లు వారిని ప్రోత్సహించవలసిందని రవాణా సౌకర్యాల అభివృద్ధి సమితి రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. దేశీయ జలమార్గాలలో రవాణా సర్వీసులను జాతీయం చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించడంలేదు.

పెండ్లి ఊరేగింపులలో కాల్పులు

ఒకరి మృతి, 6గురికి గాయాలు

పాట్నా, మే 20

పాట్నాజిల్లా పూన్‌పూన్ తాలూకా చెదిన లోడ్‌పూరు గ్రామంలో రెండు పార్టీల మధ్య రేగిన పులుమధ్య నేడు ఉదయము వచ్చిన తగాదాలో ఒకరు మృతిచెందారని మరో 6గురు గాయపడ్డారని యిక్కడికి అధికారరీత్యా తెలియవచ్చింది. పెండ్లిపూరేగింపుల్లో సంగీత ప్రసారం నిమిత్తం లౌడ్‌స్పీకర్లను అమర్చే విషయంలో ఉభయ వర్గాల మధ్య వచ్చిన పేచీ దృష్ట్యా కాల్పులు జరిగినట్లు యిక్కడికి అందిన వార్తలలో తెలుపబడినది.

ఇండోనీషియాలో చైనావిద్వేష ప్రజ్వలన

పలుపట్టణాలలో చైనీయుల ఇండ్లు, దుకాణాల ధ్వంసం

జకార్తా, మే 20

ప్రసిడెంట్ సుకర్నో తదితర ఇండోనీషియా నాయకులు పలు విజ్ఞప్తులు చేసినప్పటికి పశ్చిమ మరియు తూర్పు జావా పట్టణాలలో చైనా వ్యతిరేక ఘర్షణలు పెరిగి పోతున్నాయి.

నిన్న పశ్చిమ జావాలోని గారుటులో జరిగిన ఘర్షణలలో ఇద్దరు సైనికులు కలుపుకొని మొత్తము 14 మంది గాయపడినారు. ఇచ్చట ఇండోనీషియన్‌లు చైనీయుల ఇండ్లు దుకాణాలపై దాడి చేశారు. తూర్పు జావా రేవు పట్టణము సురాబాయాలోను బాండుంగ్ జకార్తాల మధ్యగలబైద్‌జుర్ పట్టణములోను చైనా వ్యతిరేక ఘర్షణలు జరిగినవి. జడ్‌జుర్‌లో ప్రజలు చైనా మోటారిస్టుల పెక్కుమంది ఆపివేశారు. వాళ్ళ కార్లను దొరికి చుకొని కాలబెట్టారు. అతే ఇండోనీషియన్‌లు చైనీయులపై చేయి చేసుకోలేదు, సురాబాయాలో విద్యార్థులు రెండుగంటలపేపు ప్రదర్శనల జరిపి సైన్యం పోలీసు పరిస్థితి అదుపు చేయడానికి వచ్చేలోగా కొన్నివందల చైనా దుకాణాల ధ్వంసం చేశారు. ఇక్కడగూడా చైనీయులకార్లు చాలా తగుల బెట్టబడినవి. తూర్పు జావాకు గూడా చైనా వ్యతిరేకత వ్యాపించడము ఇదే మొదటి మారు. ఇండోనీషియాలో రెండవ పెద్ద పట్టణమగు సురబాయాలో ఉదయంనుండి సాయంత్రంవరకు కర్ఫ్యూ విధించబడి ది. ఇచ్చట సలుగురు చచ్చారని వంద మంది గాయపడినారని తెలుస్తున్నది. అధికార్లు దాదాపు 400 మంది ప్రదర్శకుల తమ అదుపులోనికి తీసుకున్నారట. నిన్న బోగోర్ లోగూడా చైనా వ్యతిరేక ఘర్షణలు జరిగినవి. బోగోర్‌లో ప్రజలు తిరగబడి చైనీయుల దుకాణాలను ఇండ్లను తగుల పెట్టారు.

మలయాలో కలరా

బొంబాయినుండి 5 లక్షల డోసుల టీకాలమందు సప్లయి

సింగపూర్, మే 20

మలాకా, జొహోర్ రాష్ట్రాలందు కలరా వ్యాపించిన దువల్ల ఆవ్యాధి సోకినదన్న అనుమానంపై 240మందికి పైగా ఆసుపత్రులలో చేర్చబడ్డారు. మలయాలోని ఈ రెండు సైరిరాష్ట్రాల్లోనూ కలరావల్ల 8 మంది చనిపోయినట్లుతెలుస్తున్నది.

గత బుధవారం నుండి సింగపూర్‌లో 50వేల మందికి టీకాలువేశారు.

బొంబాయినుండి 5 లక్షల డోసుల కలరా నిరోధక టీకాలమందు, ఫార్మోజా ప్రభుత్వ నుండి రెండున్నర లక్షల డోసులమందు మలయాకు లభించింది.

ప్లాష్ ప్రచురణల కేసులో ముగ్గురు సాక్షుల వాఙ్మూలం

హైద్రాబాద్, మే 20

ప్లాష్ పబ్లికేషన్స్ కేసు విచారణ నేడు 6వ నగర మేజిస్ట్రేటు శ్రీ ఐ. రామనారాయణరెడ్డి కోర్టులో ప్రారంభమై ఫిర్యాదీ సబిన్స్‌పెక్టర్ శ్రీ అనంతాచారి మరి ఇద్దరు సాక్ష్యుల వాఙ్మూలాలు రికార్డు చేయబడ్డాయి.

సబిన్స్‌పెక్టర్ శ్రీ అనంతాచారి ప్రథమ సాక్షిగా చెప్పిన దిది:

ఏప్రిల్ 17వ మధ్యాహ్నం 12గంటలకు సిటీక్రిమినల్ కోర్టుకు అనంతాచారి పోగా అక్కడ శ్రీ ఇ. వి. పద్మనాభం ప్లాస్ నం.10 పంచుతున్నాడు. పద్మనాభాన్ని 20 సంవత్సరాలుగా అనంతాచారి ఎరుగును. అనంతాచారి ఆ ప్రచురణ చదివి అందులో ముఖ్యమంత్రి, ఐ.జి.పి., ప్రధాన కార్యదర్శులపై ఏహ్యభావం కలిగించే వాక్యలున్నట్లు గమనించాడు మరో కాపీ కూడా అడిగి ఉచితంగా పుచ్చుకొని అనంతాచారి పైఅధికారులకు అందజేశారు. ట్రూప్ బజారులో ఒకప్పుడు శ్రీ పద్మనాభ శ్రీ అనంతాచారిపొరుగున ఉండేవారట. ప్లాష్ ప్రచురణలో ఉన్నదంతా తనకు తెలిసినంతవరకు అసత్యమని అనంతాచారి అన్నారు. బాబు కేసులో పద్మనాభం ముద్దాయిగా ఉండడం తానెరుగుననీ ముద్దాయి ఇటీవికి ఐ.జి.పి. లేఖ బాబు పంపించేంత దిగజారరని తన ఉద్దేశమనీ అనంతాచారి అన్నారు. పద్మనాభం ఉపన్యాసాల తర్వాత హింసాప్రవృత్తి రెచ్చిన సంఘటనలు తానెరుగనని కాని ఆయన ప్రభుత్వాన్ని ఏహ్యభావం కలిగేట్లు విమర్శిస్తూ ప్రసంగించగా విన్నాననీ చెప్పారు. "అలిసితికోసం" అన్న ప్రచురణ చదువలేదన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వుప్రకారము తెలంగాణ ప్రాంతీయ కమిటీ స్థాపన విషయం తనకు తెలియదన్నారు. ముద్దాయి కార్యదర్శిగా ఉన్న తెలంగాణ మహాసభ (ఇప్పుడు లేదు) ఆచార్యాలేమిటో తనకు తెలియవన్నారు. ఐ.జి.పి. కుమారునికి బైర్తాబాదులో ఒక దుకాణం ఉన్నదనీ వ్యాపారం ఉన్నదనీ తెలుసేగాని ఆతడెవరో తెలియదని సాక్షి చెప్పారు. మరోముద్దాయి అహ్మద్ మొహియుద్దీన్‌ను కూడా పదేళ్ల నుండి సాక్షి ఎరుగును. అడ్మిన్‌స్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ అని ఒకటి ఆయన స్థాపించాడు.

రెండోసాక్షి సబిన్స్‌పెక్టర్ శ్రీ పార్థసారథి అహ్మద్ మొహియుద్దీన్‌ను (అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీ అధ్యక్షుడు పద్మనాభం) ఎరుగునన్నారు. ఏప్రిల్ 18 సాయంత్రం 4-30కు సుల్తాన్‌బజార్ బస్‌స్టాండుతో ప్లాష్ 10 ప్రచురణలను అతడు 25 న. పై.లకు అమ్మినే సాక్షికొన్నాడు ఆ ప్రచురణపై నివేదిక పంపారు. ముద్దాయి పద్మనాభానికి ఆంధ్ర-తెలంగాణ ద్వేషాలు రెచ్చగొట్టే అలవాటుందన్నాడు.

సుదర్శన్ ప్రింటర్స్‌లో కంపోజిటర్ శ్రీ జయరాం మూడవసాక్షిగా విచారించబడ్డారు. ప్లాష్ 10 మొదటి పేజీని మూడవ ముద్దాయి శ్రీ వెంకటయ్య (ప్రెస్ యజమాని) కంపోజ్ చేశారని చెప్పారు. ఈతని వాఙ్మూలముపై క్రాస్ పరీక్ష జరుగుతుండగా కోర్టు వాయిదా పడింది.

పి.ఎల్.480 ఒప్పందాన్ని పొడిగించడం తగును

వాషింగ్టన్ వెళ్ళుతూ ఆహారమంత్రి ఎస్. కె. పాటిల్ అభిప్రాయం

బొంబాయి, మే 20

జూన్ నాల్గవ తేదీ నుండి ప్రారంభమకానున్న ప్రపంచ ఆహార మహాసభలో పాల్గొనడానికై యునైటెడ్ స్టేట్సుకు నిన్న రాత్రి విమానములో కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి ఎస్. కె. పాటిల్ వెళ్ళారు.

విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ పాటిల్ తాము యునైటెడ్ స్టేట్సులో ఉండగా పి. ఎల్. 480 ఒప్పందం వివిధ స్థాయిలలో ఎలా పనిచేస్తున్నదో సమీక్షించగలమన్నారు. ఈ ఒప్పందాన్ని పొడిగించే విషయం వచ్చే సంవత్సరం పరిశీలింపబడుతుందన్నారు.

మన దృష్టిలో ఈ పి. ఎల్. 480 ఒప్పందాన్ని సవరింపబడిన రూపములో కొన్ని సంవత్సరాల వరకు పొడిగింపబడటం తగునన్నారు.

వ్యాపారస్తులు అధిక లాభాలు ఆర్జించకుండా ఉండటానికి ధరలు పెరగకుండా ఉండటానికి ధాన్యం తగినంత నిల్వ ఉండటం అవసరమని పాటిల్ అన్నారు.

తమ జపాన్ ప్రయాణాన్ని గూర్చి ప్రస్తావిస్తూ జపాన్ సహకారంతో మన దేశంలో తేలిక రకపు వ్యవసాయ పరికరాలు ఉత్పత్తి చేసే విషయం అలోచిస్తామన్నారు మన దేశంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి గూడా జపానీయుల సహాయం అవసరమని చెప్పారు.

మళ్ళీ ఎటనా అగ్నిపర్వతం ప్రేలుళ్లు

కెటానియా (సిసిలీ), మే 20

ఐరోపాలో ఇంకా సజీవంగా ఉన్న అగ్నిపర్వతం "ఎటనా"మీద ఆగ్నేయ భాగంలో పగుళ్ళుచూపి అందుండి మంటలు, లావాద్రవం ఉబుకుతున్నట్లు తెలిసింది.

గత కొన్ని నెలలుగా "ఎటనా" అగ్నిపర్వతం లోలోపల ఉడికిపోతున్నదట.

యు. పి. ఉపఎన్నికల్లో కాంగ్రెసు విజయం

లక్నో, మే 20

ఉత్తరప్రదేశ్ విధానసభకు చెందిన రెండు ఉపఎన్నికల్లో కాంగ్రెసు విజయము సాధించింది.

సవుత్‌తాండా రాంపూర్ నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థి నవాబ్ జాదా సయ్యద్ జుల్ఫికరలీఖాన్ ఎన్నికైనారు. రోహానియోజకవర్గం నుండి కూడా కాంగ్రెసు అభ్యర్థి వసీఉజ్జి గెలిచారు.

ఈ ఉపఎన్నికల్లో కాంగ్రెసు గెలిచినందున యు. పి. విధానసభలో బలాబలాలు ఇలాఉన్నాయి:

మొత్తం సభ్యులు 431. కాంగ్రెస్ 220, జనసంఘ 50, యునైటెడ్ సోషలిస్టులు 42, సోషలిస్టులు 15, స్వతంత్రపార్టీ 14, కమ్యూనిస్టులు14, రిపబ్లికన్ 9, స్వతంత్రులు 27.

కృష్ణా సైకిల్‌స్టోర్సు యజమాని మృతి

హైద్రాబాద్, మే 20

సికింద్రాబాదులోని కృష్ణా సైకిల్ స్టోర్సు యజమాని శ్రీ ముకుందదాస్ చతుర్భుజదాస్ నిన్న చనిపోయారు. జుటవగరాల సైకిల్ డీలర్లు గత సాయంత్రం ప్రతాపగిర్జీ కోఠీలో సమావేశమై శ్రద్ధాంజలి సమర్పించారు.

సమాజాభివృద్ధి కార్యకర్తలకు శిస్తువసూళ్ళు అప్పగించరాదు

కేంద్ర సమాజాభివృద్ధి మంత్రి ఎస్. కె. డే. అభిప్రాయం

ముజఫర్‌పూర్, మే 20

సమాజాభివృద్ధి పనికి శిస్తు బకాయాల వసూళ్ళకు ఎట్టి సంబంధము ఉండరాదని కేంద్రప్రభుత్వ సమాజాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎస్. కె. డే తెలిపారు.

సమాజాభివృద్ధి పనుల అమలుకై నిస్వార్థపరులగు కార్యకర్తలు కావాలి వారివల్ల సంఘ సేవ జరుగుతుంది. దానికిబదులు సమాజాభివృద్ధి కార్యకర్తలు శిస్తువసూళ్ళలాంటి పనులకు తగుస్థాయంటే నిర్మాణపు పనులన్నిటికి దెబ్బతగులుతవి. వారికి ప్రజలనుండి వలసినంత సహకారం ప్రోత్సాహము లభించదు అని శ్రీ డే అభిప్రాయపడినారు.

బిహార్ రాష్ట్ర పంచాయతీ పరిషత్ మహాసభకు నిన్న ప్రారంభోత్సవము చేస్తూ శ్రీ ఎస్. కె. డే ప్రజలు పాల్గొనడము ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని సాంఘిక సంక్షేమ పనులు అప్పుడే మరుకుగా జరుగుతాయని అన్నారు. అత్యవసర పరిస్థితి కారణముగా వాయిదావేయబడిన గ్రామ పంచాయత్ ఎన్నికల ఇప్పుడు జరిపించాలని ఆ విధంగా గ్రామాలలో తిరిగి చైతన్యం నెలకొనగలదని వీరన్నారు. బిహార్ పంచాయత్ పరిషత్ ఉపాధ్యక్షులు సూర్యప్రసాద్ ముఖ్యమంత్రి విరోదాన దరూ రాలేకపోవడంవల్ల ఈ సభకు అధ్యక్షత వహించారు.

25 నమరో 382 మంది సైనికులవిడుదల

పెకింగ్, మే 20

మే నెల 25 వ తేదిన 382 మంది భారత సైనికుల్ని టిబెట్ ప్రాంతంలో చాంగ్ కనుమకు ఉత్తరాన విడుదల చేస్తామని చైనా ప్రభుత్వము నేడు తెలియజేసింది. ఈ విషయం భారత దౌత్య కార్యాలయానికి తెలుపబడింది.

వందరూపాయల దొంగనోట్లు కేసుపై సెషన్స్ విచారణ

పుణా, మే 20

ఆంధ్రరాష్ట్ర వంద రూపాయల దొంగనోట్లు కేసు నిందితులను 18 మందిని సెషన్స్ విచారణకు పంపుతూ నేడు మద్రాసునగర ప్రెసిడెన్సీ 8వ మేజిస్ట్రేటు ఉత్తర్వులిచ్చారు.

నిందితులలో ఒక స్త్రీ కూడా వున్నది. నిందితులందు బళ్లారికి చెందిన ఒకబీడీల ఉత్పత్తిదారు, ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరుకు జిల్లాకుచెందిన ఒక పంచాయతి బోర్డు అధ్యక్షుడు కూడా ఉన్నారు.

నిందితులు 1960 జూన్ నుండి 1962 సెప్టెంబరులోగా 3330 దొంగ వంద రూపాయల నోట్లను ముద్రించారు. ఈ బృందం తమ దొంగముద్రణను మద్రాసు, బళ్ళారి, అనంతపూరు, బెంగుళూరు, కరైకుడి, కరైకాట్టలో నిర్వహించారు. పోలీసులు ఈబృందాన్ని పట్టుకున్నప్పుడు 400 దొంగనోట్లు మాత్రం దొరికాయి.

ఛార్జిషీటులో ప్రాసిక్యూషన్ తరపున 290మంది సాక్ష్యులు పేర్కొనబడ్డారు. ట్రయిల్ కోర్టులో ముగ్గురు అప్రూవర్లతో పాటు 96 గురు సాక్ష్యులు విచారించబడ్డారు.

సిరిమావోకు సుబాంద్రియో లేఖ

జకార్తా, మే 20

ఇండోనీషియా విదేశాంగి మంత్రి డా॥ సుబాంద్రియో చైనా-ఇండియా సరిహద్దువివాదాన్ని గురించి ఒకలేఖను సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకేకు పంపినట్లు నేడు వెల్లడించబడింది,

జకార్తాలోని సింహళ రాయబారి ద్వారా యీలేఖ పంపారట, సింహళ రాయబారి యీ ఉదయం కైలుదేశి కొలంబో వెళ్ళారు.

యువజన కాంగ్రెసు కార్యకర్తలకు శిక్షణ

ఐదు పట్టణాలలో శిబిరాలు ఏర్పరచడతాయని వెల్లడి

పాట్నా, మే 20

పూల్‌చంద్ బైన్ ఎం. ఎల్. ఎ. (రాజస్థాన్) భారత యువజన కాంగ్రెసు అధ్యక్షులు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రస్తుత దేశ అత్యవసర పరిస్థితి దృష్ట్యా యువకులకు కార్యకర్తలకు యువజన కాంగ్రెసు సైద్ధాంతిక శిక్షణ ఇవ్వగలదన్నారు.

యువజన కాంగ్రెసుకు దేశవ్యాప్తముగా వాలుగు లక్షలు ది కార్యకర్తలున్నారని వివిధ శిక్షణశిబిరాలలో వీరిలో పెంపొందించబడినవారికి శిక్షణ ఇవ్వబడుతుందని ఈశిబిరాలలో కార్యకర్తలకు క్రమశిక్షణ జాతీయ దృక్పథము, సమస్యలగూర్చి బోధించబడుతాయని వీరు తెలిపారు. ఈ కార్యకర్తలు తమ తమ ప్రాంతాలకు వెళ్ళి కాంగ్రెసు ఆదర్శాల గూడా బోధిస్తారు. శ్రీ పూల్‌చంద్ బైన్ ఇంకా ఈ వివరాల తెలిపారు:-

రాంచి, బొంబాయి, మైసూరు, భోపాలు, పైపూరులలో ఈకార్యకర్తలకు తొలుత శిక్షణ శిబిరాలు ఏర్పరచబడుతవి.

వచ్చే సెప్టెంబరు లేక అక్టోబరు నెలలో జోధ్‌పూర్‌లో యువజన కాంగ్రెసు అఖిల భారత విద్యార్థుల సెమినారును జరుపుతుంది. దేశ రక్షణ కృషిలోను అభివృద్ధి కార్యక్రమాలలోను యువకుల తోడ్పాటు రాబట్టబడుతుంది. ఈ సెమినారుకు అన్ని విశ్వవిద్యాలయాలు కళాశాలవిద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆహ్వానింపబడుతారు.

చైనా అనుసరించే సంకుచిత జాతీయ విధానం

యుగోస్లావు కమ్యూనిస్టు నాయకుని విమర్శ

బ్రెజ్‌గ్రేడ్, మే 20

చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకులు అనుసరిస్తున్న సంకుచిత జాతీయవాద విధానాన్ని యుగోస్లావ్ కమ్యూనిస్టు లీగ్ కార్యవర్గ సభ్యుడు వెల్కోస్లావ్‌కోవిచ్ విమర్శించాడు.

ఇండియా చైనా సరిహద్దు వివాదాన్ని దృష్టిలో ఉంచుకొని వీరు బూర్జువా పాలకులు అనుసరించే పద్ధతుల అనుసరించడము వల్ల సోషలిస్టు సర్వసత్తాక ప్రతిపత్తి గొప్పదనం నిరూపితం కాదని వీరన్నారు. సరిహద్దు వివాదాన్ని బల ప్రయోగంద్వారా ఒకదేశపు కమ్యూనిస్టుపార్టీ పరిష్కరించదలచినట్లయితే అది సోషలిస్టువిధానం కాదని దురహంకార పూరిత సంకుచిత జాతీయవిధానమని ఈతనన్నాడు.

ఈ యుగోస్లావ్ నాయకుడు ఇంకా ఇలా వ్యాఖ్యానించారు. చైనానాయకులకు లెనిన్ ప్రవచనాలు చాలా నచ్చుతాయి. ఐతే లెనిన్ ఉదాహరణల సరిహద్దు వివాదములో అన్వయించడానికి వీలు లేనందున బహుశః అతన్ని ఇక్కడ చైనా కమ్యూనిస్టులు ఉపయోగించుకొనలేక పోవచ్చును.

భాషా శాస్త్రవేత్తలకు సన్మాన సభ

హైదరాబాదు, మే 20

భాషా శాస్త్రాధ్యయన నిమిత్తమై ఉస్మానియా విశ్వవిద్యాలయములో నడుపబడుతున్న వివిధ శాఖలకు దేశం నలుమూలల నుండి నియోగించిన ప్రముఖ భాషా శాస్త్రవేత్తలను హిందీ ప్రచారసభ హైదరాబాదువారు తమ సభా భవనంలో 5, 10 తేదీలలో ఘనముగా సన్మానసభలు జరిపినారు. వారిలో బెంగాలు శాసన సభాధ్యక్షులు, కలకత్తా విశ్వవిద్యాలయ భాషాశాస్త్రాధ్యక్షులు సునీతకుమార్ ఛటర్జీ, ప్రసిద్ధ హిందీ భాషావేత్త అయిన డా॥ బాబూరామ సక్సేనా గారు ముఖ్యులు.

నేడు తేదీనాటి సభలో బాబూరామ సక్సేనాగారు తన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ హిందీభాష గత 150 సంవత్సరాల నుండీ భారతీయ జీవితముతో అన్యోన్యకారణ స్థాయిలో పెనగొనియున్నదన్నారు. హిందీ ఇప్పుడు తోటి భాషల సహకారంతో తనలోపాలను అవగతం చేసుకొని పురోగతి సాధించాలి. అప్పుడే అది సజీవ అభివృద్ధి సాధించగలదు.

10 వ తేదీ నాటి సభలో సుసీత కుమార్ ఛటర్జీగారు ఉపన్యసించుచు సులభమైన భాషగా రూపొందడానికి హిందీ భాషకు చరిత్ర నుండి కావలసిన వనరులు అధికంగా వున్నాయని, భారత జీవితంలో ప్రతిబింబించే వివిధ సమైక్య చిహ్నాలను అది అందించగలదని అన్నారు. హిందీ ఉర్దూ అనే రెండూ రెచ్చగొట్టకుండా ఆ భాషకు దాని సైద్ధాంతిక స్థితిగతుల నుండి అభివృద్ధి పొందడానికి అవకాశం కల్పించినట్లయితే కాలంలోనే సర్వజనామోదమైన భాషగా రూపొందగలదు.

ఈ సభకు కె. అచ్యుతరెడ్డిగారు అధ్యక్షత వహించారు.

క్రోధకృత్ సం॥ వైశాఖ బ॥ త్రయోదశి
సా 4-54 అశ్విని సా 6-27
వ వ 2-54 మొ: 4-19 వరకు
రా వ 2-53 మొ: 4-17 వరకు
(శాలివాహన శకము: 31-2-1885
21-5-1963 మంగళవారము

"నిశ్చేతనయును నెంతయు దుశ్చేష్టయునైన ప్రకృతి దొంగిలి సముద్య న్నిశ్చయ వృత్తిని గామయ నిశ్చల నిర్మల పద్మ కనిరతుండ నగుదున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

21 మే 1963

మంగళ వారము

కమ్యూనిస్టు చైనా యుద్ధోన్మాదము

—(o)—

యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో యిటీవల ఒక పత్రికా సంగమునందు కమ్యూనిస్టుచైనా విధానాలను గురించి మనస్తత్వాన్ని గూర్చి చేసిన విమర్శలు, వ్యాఖ్యలు చాల ముఖ్యమైనవి. మార్షల్ టిటో చైనా కమ్యూనిస్టులను గురించి చెప్పిన మాటలు ప్రత్యేకించి భారతకామరేడులు జాగ్రత్తగా గమనించవలసినవని మా అభిప్రాయము. కమ్యూనిస్టు పదజాలముతో యీ కమ్యూనిస్టు దేశాలు జరుపుచున్న సిద్ధాంత రాద్ధాంతాలలో యితరులకు ఆసక్తి తక్కువ; కాని కమ్యూనిస్టు చైనా నియంతల విధానాలను గూర్చి నేరుగా స్పష్టమైన మాటలలో యుగోస్లేవియా అధ్యక్షుడు చేసిన విమర్శలు అత్యంత ప్రధానమైనవి. స్టాలిన్ ఛాందస కమ్యూనిస్టు విధానాలతో, ముసుక కమ్యూనిస్టు తత్వముతో సరిపడక యింతకుముందు యుగోస్లేవియా కమ్యూనిస్టు కూటమి నుండి బయటపడినది. ఇప్పుడు మావో మూర్ఖత్వానికి వ్యతిరేకముగా మార్షల్ టిటో స్వేచ్ఛా ప్రపంచముతో కలిసి కృషి జరుపుచున్నదని చెప్పవచ్చును.

ప్రపంచ విప్లవము కొరకు అంతర్జాతీయ కమ్యూనిస్టు ద్యమాన్ని చైనా కమ్యూనిస్టులు ఉనికొల్పుచున్నారని, యీనాటి పరిస్థితులలో యీ "ప్రపంచవిప్లవము" ప్రపంచ యుద్ధము తప్ప మరొకటి కాదనీ, యిందువలన కోట్లప్రజలు నాశనమై పోగలరని యుగోస్లేవియా అధ్యక్షుడు స్పష్టీకరించినాడు. అంతేగాక ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల ప్రజలను అభివృద్ధి చెందిన యూరోప్ ప్రజలకు వ్యతిరేకముగా మారణహోమము తోనికి దించడానికి చైనా విధానాలు ఉద్దేశించబడినవని గూడ అధ్యక్షుడు టిటో అభిప్రాయపడినాడు; మోషి. జకార్తా సమావేశాలయందు కమ్యూనిస్టుచైనా అనుసరించిన కుటిలనీతిని అర్థము చేసుకొన్న వారికి మార్షల్ టిటో వెలిబుచ్చిన యీ అభిప్రాయము సరియైనదని తెలియగలదు. ఆయా దేశాల పరిస్థితులకు అనుగుణముగా ఆ దేశాలలో విప్లవాలు గాని లేక యితర విధములైన మార్పులు గాని రాగలవను సత్యమునందు చైనా కమ్యూనిస్టులకు నమ్మకము లేదనియు అంతర్జాతీయ వివాదాలను శాంతియుతముగా పరిష్కరించుకొనవలెనను సూత్రము నందు సైతము చైనా కమ్యూనిస్టులకు విశ్వాసము లేదనియు టిటో కుండబద్దలు కొట్టినట్టు తెలిపినాడు. ఇందుకు నిదర్శనముగా మన ఉత్తర సరిహద్దులలో కమ్యూనిస్టుచైనా జరిపిన దురాక్రమణనే పేర్కొనవచ్చును. కమ్యూనిస్టుచైనా యుద్ధోన్మాదాన్ని గూర్చి వ్యాఖ్యానించుచు యింతకుముందొకసారి మార్షల్ టిటో చైనా కమ్యూనిస్టులు చెంగిజ్ ఖాన్ అడుగు జాడలలో నడుచుచున్నారనిఅన్నమాటలు మరచిపోరాసివి

చైనా ఆంతరంగిక పరిస్థితులను గూర్చి గూడ కొన్ని విలువైన విషయాలను యుగోస్లేవియా అధ్యక్షుడు ప్రస్తావించానికి విముఖతము చేసినాడు ఆంతరంగిక విధానాలయందు, దేశ అభివృద్ధి పథకాల యందు, కమ్యూనులు తదితర కార్యక్రమాల యందు హిమాలయాల పరిమాణములో చైనా కమ్యూనిస్టులు తప్పులు చేసినారని, చైనాప్రజలకు లెక్కలేనన్ని కష్టాలను కలిగించినారని మార్షల్ టిటో అన్నాడు. కనీసము మార్షల్ టిటో అనుభవ సారమైనా మన భారత కామరేడులలోని చైనా భక్తులకు మానసిక రుగ్మతలను తొలగించి, మస్తిష్కాలలోని మలినాన్ని క్షాళనముచేసి జ్ఞానోదయము కలిగించ గలదో లేదో చెప్పలేము.

వేడిగాలితో శుభ్రంచేసే యంత్రము

లండన్, మే 20

లండన్‌లో ఒక సంస్థ కొత్తరకం యంత్రమును తయారు చేసింది. సున్నితమయిన ఉపరితలం గల వస్తువులను సుతారంగా శుభ్రం చేయడానికి ఈ యంత్రం ఉపయోగ పడుతుంది. వస్తువు యొక్క ఉపరితలము అరిగిపోదు. యంత్రంలో నుంచి వేడిగాలి శుభ్రం చేయవలసిన వస్తువుపై పడుతుంది. ఆ తర్వాత ఆగాలిలోనికి అలుతుల్యముగా ఉండే రసాయనాన్ని పంపిస్తాం. వస్తువును శుభ్రం చేయడం పూర్తి అవుతుంది. రసాయనం రాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. వేడిగాలికి వస్తువు అరుతుంది. సుతారమయిన ఉపరితలములుండే వస్తువులను శుభ్రం చేయడానికి బాగా ఉపయోగ పడుతుంది ఈ యంత్రము.

పశ్చిమ బెంగాల్-తూర్పు పాకిస్తాన్ సరిహద్దు సమస్యలు

ఢాక్కా, మే 20

పశ్చిమబెంగాల్ మరియు తూర్పు పాకిస్తాన్ మధ్యగల అన్ని సరిహద్దు వివాదాంశాల పరిష్కారానికి నిన్న పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్ అధికార టీముల మధ్య ప్రాథమిక సంప్రదింపులు జరిగినవి.

జెరుబారీ విభజన మహానంద సరిహద్దు ఎల్లల ఏర్పాటుగూర్చి నేడు చర్చలు జరుగుతవి.

పశ్చిమబెంగాల్ అధికార బృందానికి ఆర్. ఆర్. బెనర్జీ నాయకత్వము వహిస్తారు. తూర్పు పాకిస్తాన్ వైపు అచ్చటి ల్యాండ్ రికార్డుస్ డైరెక్టర్ నాయకత్వం వహిస్తున్నారు.

అల్లాదుర్గంలో మహిళామండలి స్థాపన

[మా విలేఖరి]

తూప్రాన్‌పేట, మే 20

ఆందోలు తాలూకా అల్లాదుర్గం గ్రామములో యీనెల 10 వ తేదీన స్థానిక పాఠశాల ఆవరణలో సమావేశము జరిగి మహిళామండలి స్థాపించబడినది.

ఈ సమావేశమునకు శ్రీ సుశీలగ్రామసేవిక అధ్యక్షత వహించినది. ఈ క్రిందివారు తీర్మానముగా కార్యనిర్వాహకవర్గమునకు ఎన్నుకోబడినారు:-

అధ్యక్షులు: శ్రీమతి తారాబాయి, ఉపాధ్యక్షులు: శ్రీమతి నాగరత్నమ్మ, కార్యదర్శి: శ్రీమతి టి, సుందరమ్మ.

ఆర్థికమంత్రి మొరార్జీదేశాయి రాజీనామా ఇవ్వాలి: బాబూ భాయి వైద్య

రాజ్‌కోట్, మే 20

ప్రభుత్వం ప్రకటించిన బంగారం కంట్రోలు విధానం విఫలమైందనీ, అందువల్ల కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి రాజీనామా ఇచ్చి తీరాలని గుజరాత్ విధాన సభ సభ్యుడు శ్రీ బాబూ భాయి వైద్య నిన్న ఇక్కడ అన్నారు.

స్వతంత్ర పార్టీ ఏర్పాటు చేసిన నిన్న ఎన్నికల ప్రచారసభలో శ్రీ వైద్య ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు. దాచి పెట్టబడిన బంగారాన్ని వెలికి రప్పించడానికిగాను శ్రీ దేశాయి బంగారం కంట్రోలు నిబంధనలను అమలు పర్చారని, కోటీశ్వరులకు రూపాయలునిలువచేసేబంగారంలభ్యంకాగలదని ఈ పేరుకున్న అంచనాకు బదులు 10 కోట్ల రూపాయల విలువగల బంగారం కూడా లభ్యంకాలేదని శ్రీ వైద్య అన్నారు.

దీనివల్ల శ్రీ దేశాయి బంగారం కంట్రోలు విధానం విఫలమైనట్లు వెల్లడిఅవుతున్నదనీ, తన "వైఫల్యానికి" ఆయన రాజీనామా ఇవ్వాలని వైద్య అన్నారు.

జయపూర్ మహారాణి గాయత్రీ దేవి కూడా ఈసభలో ప్రసంగించారు

స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో పేర్కొన్న ఉన్నత లక్ష్యాలకు, ఆశయాలకు విరుద్ధంగా నేటి కాంగ్రెసు వారుప్రవర్తిస్తున్నారనీ, పరిపాలనా యంత్రాంగం సక్రమంగా, సమర్థవంతంగా నడపడానికి పటిష్టమైన ప్రతిపక్షం అవసరముందని ఆమెఅన్నారు.

రాజ్‌కోట్‌లో రాజాజీకి నల్లజెండాల స్వాగతం

ఆర్యన్ యువ జనసంఘ కార్యకర్తలచే వ్యతిరేక ప్రదర్శనము

రాజ్‌కోట్, మే 20

స్వతంత్రపార్టీ నాయకుడు రాజాజీ ఇచ్చటికిరాగా దాదాపు 40 మంది ప్రదర్శకులు నల్ల జెండాలుతీసుకొని వ్యతిరేకప్రదర్శనలజరిపారు. రాజాజీ వెళ్ళి పోవాలని నినాదాలు చేశారు.

రాజాజీ అమెరికా అనుకూల, ఇంగ్లీషు అనుకూల, హిందీ వ్యతిరేక విధానాల ప్రచారం చేస్తున్నారని మహారాష్ట్ర ఆర్యన్ యువజన సంఘం ఈనల్ల జెండాల ప్రదర్శనను ఏర్పాటు చేసింది. రాజకోట పార్లమెంటరీ నియోజకవర్గం నుండి స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం. ఆర్. మసానీ పోటీచేస్తున్నారు. వీరికి ప్రచారం చేయడానికై సి. రాజగోపాలాచారి రాజకోట నియోజకవర్గంలో పర్యటించడానికి వచ్చారు.

సెకండరీ విద్యా ప్రమాణాల పతనంపై స్టడీ క్యాంపు

నిజామాబాదులో వచ్చే నెల 1 నుంచి 5 వరకు

నిజామాబాదు, మే 20

సెకండరీ విద్యావిధానంలో విద్యా ప్రమాణాలు పడిపోతున్నయన్న ఆశంపై ఒక స్టడీ క్యాంపును వచ్చేనెల 1వ తేదీనుంచి 5వ తేదీవరకు నిర్వహించబడుతుంది. నిజామాబాదు జిల్లా పరిషత్తు స్టేటీచర్సు యూనియన్ సహకారంతో యీక్యాంపునుఏర్పాటు చేస్తున్నది. స్టడీ క్యాంపుకు కావలసిన భూగట్టా సేకరణ మొదలైనవి పూర్తి చేయబడినవి.

ఉస్మానియా యూనివర్సిటీకిచెందిన ప్రొఫెసర్ వేదాంతాచారి, శ్రీ ఎస్. కృష్ణారావు ప్రభృతులు క్యాంపుకు హాజరవుతారు. నిజామాబాదులోని సెకండరీ స్కూళ్ళ పెడాగ్మాస్టర్లు జిల్లాలో యెంపిక చేయబడ్డ కొంతమంది టీచర్లు దీనిలో పాల్గొంటారు.

ఉపాధ్యాయుల వేతనాల హెచ్చింపు

ఉన్నతాధికార కమిషన్ స్థాపనకయి అభ్యర్థన

హైదరాబాదు, మే 20

ఇక్కడ జరిగిన ఉపాధ్యాయుల సభ్యులో ఉపాధ్యాయుల వేతనపుస్కేళ్లు హెచ్చించడానికి ఉన్నతాధికార కమిషన్‌ను వేయాలని ఒక తీర్మానము ద్వారా కోరబడినది. ఈ సమస్యపై అఖిలభారత సెకండరీ ఉపాధ్యాయుల ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్. నిరాజ్ అధ్యక్షత వహించారు. ప్రయివేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు వారి ఉద్యోగాలకు భద్రతకయి చట్టరీత్యా రక్షణ కల్పించాలని గ్రామీణ పాఠశాలలలో పనిచేసే మహిళల పరిస్థితులను రక్షించాలని మరో తీర్మానంలో కోరబడినది.

సిరియాలో ప్లబిసైట్‌కు వాగ్దానం

డమాస్కస్, మే 20

ఈజిప్టు, ఇరాక్ సిరియాలలో ఫెడరల్ రాజ్యాన్ని ఏర్పరచాలన్న తైరో ప్రకటనను తమ ప్రభుత్వం అక్షరాలా అమలు పరచగలదని సిరియా ప్రధాని సాల్హ్ ఎల్దిన్ బిటర్ ప్రకటించారు. ఇట్టి ఫెడరల్ రాజ్యస్థాపనకై తమ ప్రభుత్వం ప్లబిసైట్‌ను గూడా జరుపగలదన్నారు.

చంద్రలోక యాత్రకు చార్జీ

రాకూ పోనూ ముప్పై

జర్మన్ మార్కులు

పశ్చిమబెర్లిన్, మే 20

"అంగారక గ్రహ యాత్రకు వ్యయమె తవుంది? అనే విషయంపై, ప్రఖ్యాత జర్మన్ గణిత శాస్త్రవేత్త మిస్టర్ హారీ, ఒబర్ రుప్పీ, పశ్చిమ బెర్లిన్ సాంకేతిక విశ్వవిద్యాలయానికి పందొమ్మిదివందల అరవై రెండులో గిర్రిష్మంలో పరిశోధనను సమర్పించారు. మిస్టర్ రుప్పీ వయస్సు ముప్పైనాలుగు. పందొమ్మిది వందల ఏభై నుండి అమెరికాలో, ప్రపంచ ఖ్యాతి నార్జించిన రాకెట్ ఇంజనీర్ డాక్టర్ వెర్నల్ వాన్ బ్రౌన్‌కి తోడుగా పరిశోధనలు చేస్తున్నారు. బెర్లిన్ విశ్వవిద్యాలయంలో త్వరలో రాకెట్ ఇంజనీరింగ్, రోదసీ పరిశోధనలకుగాను ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పరచుతారని మిస్టర్ రుప్పీకి తెలిసింది. యెంతో కాలముగా ఇంజనీర్లు రాకెట్ పరిశోధనలో నిపుణులు కనీసతీయటి కలలు ఫలించాయి. పందొమ్మిది వందల అరవై మూడు జనవరిలో బెర్లిన్ విశ్వవిద్యాలయంలో ప్రత్యేకవిభాగం ప్రారంభమవుతుంది. ఇదే కాకుండా, ఒక ప్రత్యేక పరిశోధనాలయమే వెలసింది. స్టట్‌గార్టుకు చెందిన రాకెట్ నిపుణుడు ఆచార్య యోగిన్ సాంగల్‌కు గురుపీఠాన్ని అధిష్ఠించవలసిందిగా ఆహ్వానం వెళ్ళింది. 50 ఏండ్లవయస్సుగల ఆయన బెర్లిన్‌లో పదవిని స్వీకరించాడు. పై చెప్పబడిన రెండు పరిశోధనాలయాల ప్రారంభోత్సవానికి వెర్నల్ వాన్ బ్రౌన్, ప్రొఫెసర్ హెర్మన్ ఒబెర్త్ హాజరయ్యాడు. బెర్లిన్ సాంకేతిక విశ్వవిద్యాలయం వారు వారికి గౌరవ పిరుదులిచ్చి సత్కరించారు. రాకెట్ ఇంజనీరింగ్, రోదసీ పరిశోధనల్లో ప్రపంచములో ఇంగ్లండ్‌ను పొందిన ఘనత మిస్టర్ హారీ రుప్పీకి దక్కింది.

ఈ నూతన సిద్ధాంతంలో ప్రధమంగా పట్టభద్రుడైనవాడు మిస్టర్ రూప్పే ఖగోళగణిత, భౌతిక శాస్త్రాలను లోతుగా అధ్యయనం చేశాడు. అయిదు సంవత్సరాలక్రితం ఆయన యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు వెళ్లాడు. మూడు సంవత్సరాలుగా, అమెరికన్ అధికార రోదసీ పరిశోధనలకు చెందిన జార్జి మార్షల్ కేంద్రంలోని ఒక ప్రత్యేకశాఖకు అధిపతిగా పనిచేస్తున్నాడు. రోదసీ యాత్రలకు సంబంధించిన ఆర్థిక పథకాలను పరిశోధనలు చేసి రచించడంలో మిస్టర్ రుప్పే నిపుణుడని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. గతించిన సంవత్సరాల్లో మిస్టర్ రుప్పీ కాలిఫోర్నియా వారి సలహాలు సహాయం పొందకుండా రోదసీలో జరిగిన ప్రయోగమేదీ లేదు. చంద్రలోకాన్ని చేరుకోటానికి అమెరికన్ రోదసీ యాత్రికులు తలపెట్టిన "అపోలో" వెంచర్‌కు సంబంధించిన ఆర్థికపథకం మిస్టర్ రుప్పీ పలుకోణాల పరిశీలనమే.

మిస్టర్ రుప్పే ఈ సుధ్య పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చంద్రలోకానికి వెళ్ళిరావటానికి ఒక్కొక్క యాత్రికునికి ముప్పై లక్షల జర్మన్ మార్కులు అవుతుందనీ అంగారక గ్రహ యాత్రకు అంతకంటే యెక్కువే అవుతుందనితెలియజేశారు. ఈ భేతాళ పథకాలు మామూలు మనుష్యులకు నమ్మశక్యంగాని అభూతకల్పనలుగా కన్పిస్తాయి. గాని, వాటిపై జరుగుతున్న పరిశోధనాంశాలను తిలకిస్తే నిపుణులకు సాధ్యమేనని నూరిపిస్తున్నది.

ప్రస్తుతం మిస్టర్ రుప్పే చంద్రలోకానికి అంగారకగ్రహానికి తలపెట్టిన యాత్రలకయ్యే వ్యయాన్ని తగ్గించటానికి లేదా తగ్గకుండా చేసే మార్గాలన్నీ కనిపెట్టడానికి పరిశోధనలు చేస్తున్నారు. ఈ పరిశోధనలు కొనసాగవలసి జయప్రద మయ్యాయనే నమ్మకం కలిగిస్తున్నాయి. రోదసీలో భూమిచుట్టూ తిరిగే ఉపగ్రహాన్ని ప్రయోగించటానికి వేసు ఎలిమిదివేల జర్మన్ మార్కులు ఖర్చు అవుతుంది. త్వరలో, ఒక ప్రమాదంగా రోదసిలోకి ప్రయోగించబడే సీ. బ్రదు శని రాకెట్ ఈ ఖర్చును పదోవంతు తగ్గిస్తుంది. బయలుదేరిన చోటనుండి మరలకుండా తిరిగివచ్చే బూస్టర్ మిషన్ ఈ వ్యయాన్ని చాలా మట్టుకు తగ్గిస్తాయి. ఆర్థిక పథక రచనలో అత్యధికమయిన మిస్టర్ రుప్పే. జార్జ్ కిస్ పున్నా లేకపోయినా అంతకు తగ్గాన్ని అయించా లనుకుంటున్నా విజ్ఞాన శాస్త్రవేత్తలకు పెన్నిధుకవటి వారనే చెప్పాలి.

(యు. పి. ఎస్.)

పాపన్నపేటలో ఉత్పత్తి కేంద్రం

పైదరాబాదు ఖాదీసమితిచే స్థాపన

(గోలకొండ పత్రిక విలేఖరి)

తూప్రాన్‌పేట, మే 20

అందోలు తాలూకా పాపన్నపేట గ్రామములో యీనెల 5 వ తేదీన హైదరాబాదు ఖాదీసమితి పటాన్చెరు నుండి యిక్కడ ప్రొడక్షన్ సెంటర్ ఏర్పాటు చేయబడింది. ఈ స్థానపరిశోధనానికి సభ అధ్యక్షులు అధ్యక్షతవహించారు. ఈ కేంద్రంలో గూడియిస్తి నూలు తయారు చేయటము, నూలు యిచ్చిన గుడ్డలు నేయడం మొదలగు పనులు జరుగును, యీ సంస్థ పటిష్టతకు శ్రీవి. వెంకట్రాజు ప్రచారకార్యకర్త చాలకృషి చేయుచున్నారు. ఈ సంస్థయొక్క విలువ స్థానిక ప్రజలకు పరిసర గ్రామాల ప్రజలకు తెలియ చేయబడుచున్నది. పారిశ్రామికులు ఖాదీఅభిమానులు, నిరుపేదలు మొదలగువారు యీశాఖ నుండి లాభపడాలని అధ్యక్షులు విజ్ఞప్తి చేయుచున్నారు.

దేశంలో వివిధ సంస్థల జాతీయీకరణకు ఆందోళన

ఈనెల 27 న భారీయెత్తున రాష్ట్రంలో ఉత్సవాలుజరపాలని శ్రీ కె. ఎల్. నరసింహం విజ్ఞప్తి

హైదరాబాద్, మే 20

రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ కె.ఎల్. నరసింహం చేసుకొన్న ఒక ప్రకటనలో యిలా పేర్కొన్నారు:

ఈనెల 15, 16, 17 తేదీలలో న్యూఢిల్లీలో జరిగిన అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో దేశంలోని బ్యాంకులు, ఆయిల్ కంపెనీలు, జూట్, సుగర్ మిల్లులు, బొగ్గుగనులు, ఎగుమతి దిగుమతి వాణిజ్యం మొదలైనవి జాతీయం చేయాలని, సామాన్య ప్రజలపై పన్నులభారం తగ్గించుటకై మద్యపాన నిషేధ విధానాలని స్థగితపెట్టాలని మాజీ మహారాజులకు ప్రివీపర్సు లివ్వటం నిలుపుదల చేయాలని దాల్మియా జైనులచే నిర్వహించబడుతున్న సంస్థలను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వానికి సూచించబడినది. ఈ అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టిలోకి తెచ్చుటకై మే 27 న అఖిలభారత స్థాయిలో జాతీయీకరణను అనుకూలముగాను, పన్నుభారం పట్ల నిరసన తెలుపుటకు భారీయెత్తున ఉత్సవము జరపాలన్న నిర్ణయం యీసమావేశంలో తీసుకోబడినది.

ఈ ఉత్సవ సందర్భంలో యీనెల 27 న ప్రదర్శనలు, బహిరంగసభలు యేర్పాటు చేయవలసిందని రాష్ట్రంలోని ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అనుబంధ సంఘాలకు రాష్ట్రశాఖ విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర వక్ఫ్ బోర్డులో షియాలకు ప్రాతినిధ్యం

నగరంలోని వివిధ ముస్లిం సంస్థల ప్రతినిధులు ప్రముఖులు సమావేశమై రాష్ట్ర ముస్లిం వక్ఫ్ బోర్డులో షియాలకు ప్రాతినిధ్యం యివ్వవలసిందని నిరసన తెలుపుతూ ఒక తీర్మానాన్ని చేశారు.

తీర్మానంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ముస్లిం లందరికి సమానప్రాతినిధ్యము యిస్తే సాంప్రదాయానికి భంగము వాటిల్లకుండా యీ పొరపాటును వెంటనే సర్దుబాటు చేయగలందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడినది.

ఈ సందర్భంలో షియా మహాసభ చేసిన సూచనలను అనుసరించిన దృక్పథాన్ని బలపరుస్తూ సమాజపు సభ్యులు మరో తీర్మానం చేశారు. తీర్మానములో వక్ఫ్ బోర్డుకు సమర్థవంతమైన షియా ప్రతినిధికి ప్రాతినిధ్యం కల్పించ గలదన్న ఆశాభావం వ్యక్తం చేయబడినది.

రామగుండం ధర్మల్ విద్యుత్ కేంద్ర విస్తరణ

యు. ఎస్. నుండి 8.5 మిలియను డాలర్లపరపతి

న్యూఢిల్లీ, మే 20

ఆంధ్ర ప్రదేశ్‌లోని రామగుండం ధర్మల్ విద్యుత్ కేంద్ర విస్తరణకు యునైటెడ్ స్టేట్సు నుండి సహాయాన్ని పొందడము గూర్చి సంప్రదింపులు విజయవంతముగా ముగిసినవని తెలుస్తున్నది.

ఈ ప్రాజెక్టుపై యునైటెడ్ స్టేట్స్ నుండి 8.5 మిలియన్ డాలర్ల సహాయము లభించగలదని ఈ సందర్భంగా ఒప్పందముపై కొద్ది రోజులలో సంతకాలు జరుగుతాయని విశ్వసింపబడుతున్నది. గంటకు 36వేల పౌండ్ల ఆవిరి శక్తిగల రెండు బాయిలర్లతో 50 నుండి 60 మెగావాట్ల టర్బోజనరేటర్ల రామగుండం విద్యుత్ కేంద్రములో స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్దేశిస్తున్నది. ఈ విస్తరణ పథకాన్ని కేంద్రప్రభుత్వము, ప్లానింగ్ కమిషన్ ఆమోదించాయి గూడా. ఈ విస్తరణ కార్యక్రమానికై రూ. 4.84 కోట్లు కావాలి. ఈ సందర్భముగా క్రొత్తగా వేయబడిన ట్రాన్స్‌మిషన్ లైనులు సబ్‌స్టేషన్లకు రూ. 79లక్షలు ఖర్చు అవుతుంది. 1965-66 నుండి ఈ విస్తరణ పథకం క్రింద ఎక్కువ విద్యుచ్ఛక్తి ఉత్పాదన జరిగి ప్రజలు లాభపొందగలరు. రామగుండ వద్ద కాల్షియం కార్బైడ్ మరియు కాస్టికు సోడా ఫ్యాక్టరీ నిర్మాణానికి గూడా ఒక పథకం మంజూరయినది. దీనికి, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధపరిశ్రమలకు విద్యుచ్ఛక్తి కావాలి.

తాయిలెండ్‌కు ఆవో 748 విమానాలు

లండన్, మే 20

రెండవ వరుసలో తయారవుతున్న బ్రిటిష్ హాకర్ సిడ్డలీ ఆవో 748 విమానాలు నాలుగింటిని సప్లయ్ చేయవలసిందిగా కోరినది. తాయిలెండ్ పిటలో ఒకటి రాజు కొత్త ఉపయోగానికి, మిగతా మూడు విమానాలు తాయీ ఎయిర్వేస్‌కు. తాయిలెండ్ విమాన చోదకులూ, ఇంజనీర్లూ బ్రిటనులో శిక్షణ పొందుతారు.

అర్జెంటైనా విమానయాన సంస్థ, పబ్లిక్ వైమానిక దళం, స్వతంత్ర బ్రిటిష్ విమానయాన సంస్థలు సైర్వేస్ కోచ్ ఎయిర్ టి. కె. ఎస్. ఎయిర్ ట్రాన్స్‌పోర్టు, రాయల్ నైజీరియా దళం- ఇవి ఇప్పటికు ఆవ్రో 748 విమానాలను ఉపయోగిస్తున్నవి.

ఈ విమానాలు కొత్త వరుస వాటిని అనుమతి పద్ధతిలో భారత దేశములో తయారుచేస్తున్న సంగతి తెలిసినదే.

రోల్స్ - రాయిస్ యాక్సిల్-7 ఇంజనులు రెండు ఉండేయీ విమానంలో 52 గురు ప్రయాణం చేయవచ్చు.

సీరెస్ 2 ఆవో 745 విమానము ఆగ్నేయాసియాలు ఇటీవల పర్యటించినది 18 దేశాలలో చూచారు. 27,500 మైళ్ళు ప్రయాణం చేసినది.

కలకత్తా, ఢిల్లీలలో మేలిన మూడు ప్రదర్శనలు ఇచ్చినది ఈ విమానం. అప్పుడు ఇందులో ప్రయాణం చేసిన వారిలో రక్షణ ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య, రవాణా శాఖ ఉపమంత్రి అహమ్మద్ మొహియుద్దీన్, పౌర విమానయాన శాఖ డైరెక్టరు జనరల్ శ్రీ ఆర్. ఎన్. కట్టూ, కొంత మంది పత్రికా ప్రతినిధులూ ఉన్నారు.

హిందీ ప్రచార సభ కార్యాలయంలో సాహిత్య గోష్ఠి

హైదరాబాదు, మే 20

ఈ నెల 15వ తేదీ సాయంకాలం 6 గంటలకు హిందీ ప్రచార సభలో కమల ప్రసాద్ కమల అన్వర్యాన ఒక సాహిత్య గోష్ఠి జర

హైద్రాబాద్ రోలర్ ఫ్లోర్‌మిల్స్ కం. లి.
టెండర్

హైద్రాబాద్ రోలర్ ఫ్లోర్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ ఆబిడ్‌రోడ్, హైద్రాబాద్ దిగువ సూచించిన వస్తువుల కొనుటకై 25-5-1963 లోపున సీల్డు టెండర్లు కోరుచున్నారు.

1. బైండింగ్ బ్లాక్స్‌తో డాల్ మిల్ విడిభాగములు.
2. వ్యాస్టు ఐరన్ మరియు మిల్డు స్టీల్ పుల్లీస్.
3. పెడెస్టల్స్ మరియు వ్యాస్టు ఐరన్ స్క్రాప్.
4. స్క్రాప్స్ ఐరన్.
5. సూపర్ ఐరన్.
6. హన్సియన్ బ్లాక్.
7. చెడిపోయిన సంచులు.
8. సుమారు త్రిప్పే 10 టన్నులు (అల్యూమినియం అండ్ ఇంగ్లీష్ మేక్)
9. వివిధ సైజుల బాల్ బేరింగులు 50.
10. ఖాళీ టిపాలు, 45 గ్యాలన్లవి 12.
11. గ్రీస్ టిపా 1, కాలిన నూనె కలిగియున్న 2 టిపాలు.
12. కిరోసిన్ ఆయిల్ ఖాళీ టిన్నులు 14.
13. గ్రీస్ ఖాళీ టిన్నులు 6.
14. ఫిల్టర్స్ 6.

పై వస్తువులకొనుటకు ఉద్దేశ్యముగలవారు వస్తువులను పరిశీలించి పై తేదీవరకు సూచించిన ఫారమ్‌లో ఆఫర్లు పంపగలరు.



హైద్రాబాద్-ఎ

బుధవారం మే 22

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-45 భక్తి రంజని 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 ఎస్. భానుమతి 7-45 ఆశాలతా కులకర్ణి: ఖయాల్ 8-00 అం-వా, 8-15 దేశభక్తి చాటలు, 8-30 డి. శేషగిరిరావు: వయొలిన్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము-విజయవాడ నుండి రిలే, 1-00 మహిళా సమాజ. 1-30 ఆశాలతా కులకర్ణి: ఖయాల్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 కన్నడశ్రోతలకు 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్ (హిందీ) 7-30 హైద్రాబాద్ బి వలె, 7-45 ప్రసంగము (హిందీ) కారి కేశ్వరి సిన్హా 8-00 నుడిగంటి నాటిక రచన: వేలూరి సహజానంద 8-30 ఢిల్లీనుండి రిలే 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 సుగం సంగీత్ 10-00 ఆశాలతా కులకర్ణి: ఖయాల్ 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

69.42 మీ (3955 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎవలె 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఎస్. భానుమతి 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎవలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 డి. శేషగిరిరావు వయొలిన్ 8-00 హైద్రాబాదు ఎ వలె, 9-15 ఆంగ్లంలో 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-00 ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ 10-30 హైద్రాబాదు ఎ వలె 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని, (హైద్రాబాదు నుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 నటరంగం, 7-30 వి. ఎల్, జానకీరామ్: వీణ పుల్లెలపేరి సోమయాజులు: వయొలిన్ 8-00 అం-వా, 8-15 హైద్రాబాద్ వలె, 8-30 హైద్రాబాద్ వలె. 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైద్రాబాదునుండి రిలే), 1-30 భారతదేశం సైనా భూతము రూపకము, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 బొమ్మరిల్లు పాటలు 7-45 రణదుందుభి 8-00 నాటిక (హైదరాబాద్ నుండి రిలే), 8-30 (ఢిల్లీనుండి రిలే), 8-40 విరామ సంగీత, 8-45 ఢిల్లీ నుండి రిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఆంగ్లంలో 9-30 ఢిల్లీ నుండి రిలే), 9-15 ఎ సీత సత్యవతి 10-00 వి. ఎల్. జానకీరామ్: వీణ పుల్లెల పేరి సోమయాజులు: వయొలిన్ 10-35 ప్రసార సమాప్తి.

సినీమా విచిత్రం
"సినిమోరియమ్"
త్వరలో ప్రపంచ ప్రదర్శనలో ప్రదర్శన

హూస్టన్, మే 20

హూస్టన్‌లో జరుగుతున్న అంతర్జాతీయ సలుపుప్పు ప్రదర్శనలో "మే" మాసాంతంలో ప్రత్యేకతలన చిత్రనిర్మాణ "అసల్ బర్టు బార్టిన్" చలన చిత్ర రంగంలో అతి సవిన్నమైన విచిత్రాన్ని ప్రదర్శిస్తాడు. అతడు ఎన్నో సంవత్సరాల కృషిఫలితం. గోళాకృతిలో ప్రదర్శితమయ్యే ఈ సినిమోరియమ్‌ను. ప్రజలు తిలకించే అవకాశం లభించబోతున్నది. దినదినం పదోన్నతి కొత్తదనంతో పురోగమిస్తున్న సినిమారంగంలో "సినిమా స్కోప్", టాక్ ఎ. ఒ, "సినిరమ"లకు వంటి విశేషాల కంటే ఇది ఎంతో విశిష్టమైంది. చలన చిత్ర పరిక్రమలో సరికొత్త అధ్యాయాన్నే ప్రారంభించింది. నిజం చెప్పాలంటే. దృశ్యాన్ని వలయాకారంలో ప్రదర్శించే ఈ సిద్ధాంతం ఇవాళ్టిదికాదు, నిన్నటిది కాదు,పంతొమ్మిదివందల సంవత్సరం నాటికే విజ్ఞాన శాస్త్రవేత్తలకు స్పష్టంగా తెలుసు. రకరకాల ప్రయోగాల అనంతరం. నాడు పారిస్‌లో జరిగినప్రపంచ ప్రదర్శనలో ప్రేక్షకులకుచూపబడింది. మొదట వలయాకారంలో అమర్చబడిన పంజరాలు రేకులతో దృశ్యాన్ని చిత్రీకరించారు. అనంతరం పంజరాలు చిత్రాల్ని, పంజరాలు పార్శ్వాలన్ల సహాయంతో వలయాకారంలో వున్న తెరపై ప్రదర్శించారు, అంటే ప్రేక్షకులకు చుట్టూవందల అరపై డిగ్రీల్లో ప్రదర్శితమైన దృశ్యం కన్పిస్తుంది. వివరంగా చెప్పాలంటే, సన్నివేశంలో మనము ఒక మూగ పాత్రగా కూర్చొని చుట్టూ జరుగుతున్న దాన్ని చూస్తాం. ఈ పద్ధతిపై తరువాత జరిగిన ఎన్నెన్నో ప్రయోగాలు. విజయవంతమవటమే గాకుండా. ఒకరకమైన చైతన్యాన్ని కల్గించాయిగాని ప్రయోగశాలను దాటి బాహ్య ప్రపంచాన్ని మాత్రం చూడలేక పోయాయి. కారణం ఒకే సారి పదిన్నొందు కెమేరాలు ఉపయోగించాలి గాబట్టి, ముడి ఫిలిం మామూలుకంటే పంజెన్నొందు రెట్లు ఎక్కువగా కావాలి. పైపెచ్చు ఈ పద్ధతిలో చిత్రనిర్మాణానికి కావలసిన సాంకేతిక పరికరాల వెల అధికం, ఒకవేళ అధిక వ్యయానికి సిద్ధపడి చిత్రనిర్మాణానికి పూనుకున్నా, ఫలితం తృప్తికరంగా వుండదు. దృశ్యాన్ని పంజెన్నొందు కెమేరాలతో చిత్రీకరించటం వలన తెరపై ప్రదర్శితమయ్యే చిత్రంలో కాంతి సమానత వుండదు. అదీగాక మూడు వందల అరపై డిగ్రీల్లో కన్పించే దృశ్యం పంజెన్నొందు పోర్జిక్టర్లతో ప్రదర్శించటం కాబట్టి పంజెన్నొందు ముక్కల్ని అతికినట్లు కన్పిస్తుంది.

అయితే అసల్ బెర్టు బార్టిన్ కనుగొన్న సూత్ర విధానంలో ఈ లోపాలేమీలేవు. కింబ ప్రతిబ సిద్ధాంతాన్ననుసరించి, అద్దాల సహాయంతో మూడువందల అరపై డిగ్రీల్లోవున్న దృశ్యాన్ని కుదించి చిత్రీకరించటం జరుగుతుంది. ఈ విధంగా తీసినచిత్రాన్ని ప్రదర్శించటానికి గోళాకృతిలో వుండే ప్రత్యేకమైన సినీమా హాలు కావాలి. ప్రేక్షకులకు తాము పెద్ద బంతిలోపల కూర్చున్నట్లుంటుంది. అరుగునుండి ప్రేక్షకుల మధ్యగా పైకప్పుకు వెళ్ళాడుతుండి గోళాకారంలో వుండే అద్దం పైకి చిత్రాన్ని ప్రదర్శించుతారు. దృశ్యం ఈ అద్దం పైన వ్యాపించి చెంది మూడువందల అరపై డిగ్రీల్లోవున్న తెరమీద పునః ప్రసారమౌతుంది. అంటే మూడు వందల అరపై డిగ్రీల్లోవున్న తెరపై అనగా మనచుట్టూ దృశ్యం కనిపిస్తుంది. ఈ పద్ధతి వలన కలితం చాలా స్పష్టంగా వుంది.

ప్రేక్షకులు తిరుగుడు కుర్చీల్లో కూర్చుంటారు. చుట్టూ వున్న తెరపైన సన్నివేశం. ప్రత్యేకమైన సాధనాలతో శబ్దంలో సహజత్వాన్ని కల్గించటం వలన తాము చూస్తున్నది సత్యమే నని భ్రాంతి ప్రేక్షకులకు కలుగుతుంది. ఉదాహరణకు తెరమీద రైలు ప్రయాణము సన్నివేశం జరుగుతున్నది. ప్రతి ప్రేక్షకుడూ తాను రైలు కంపార్టుమెంట్‌లో కూర్చుని వున్నట్లు భావిస్తాడు. తాను కూర్చున్న కుర్చీకి దగ్గరనుండి రైలు చక్రాల ధ్వని, ఆ కొసనుండి ఇంజన్ రూపు, అక్కడ ప్రక్కగా మరో రైలు ఘర్షణచేస్తూ దాటిపోతున్న శబ్దం, అతలో మరో ప్రక్కన తలుపు తీసుకుని టిక్కెట్ కలెక్టర్ ప్రవేశం.... చుట్టూ జరుగుతున్న దృశ్యంలో సన్నివేశానికి తగ్గట్లున్న సహజమైన శబ్దాన్ననుసరించి ప్రేక్షకుడు తనకు తెలియకుండానే ఆ వైపునకులిరుగుతాడు. ఇట్లా పదే పదే అటు ఇటూ తిరగటం వలన రసభంగమే జరిగి, ప్రేక్షకులు చిత్రాన్ని ఆనందించలేదని అనుకోవటం పొరపాటు. సహజంగా చుట్టూ జరుగుతుండే విశేషాల పైకిగాని, వింతల పైకి గాని సన్నివేశాలపైకిగాని అనుకోకుండా మన మనసు మన దృష్టిని తీసుకు వెళ్ళటం సహజంగా జరిగేదే కదా.

అనంత దృక్కోణం వలన సినీమోరియమ్ సిద్ధాంతాన్ననుసరించి, వలయాకారంగా వుండే తెరపైన ప్రదర్శితమయ్యే మూడు డి. చిత్రం, ప్రేక్షకుల్ని జరుగుతున్న సన్నివేశంలోని ఒక పాత్రగానే గ్రహిస్తుంది. అంటే వేగంగా పరుగెత్తుచున్న కారు మనవైపే వస్తున్నట్లు, మనపైన పడబోతున్నట్లు మనం భ్రమ పడటం, మనగుండె దడదడ కొట్టుకోవటం జరుగుతుంది.

(యు. పి. యస్.)

బస్సుప్రమాదంలో యిద్దరు మృతి

(మా. వి.)

భువనగిరి, మే 20

భువనగిరి-మోదుకూరు రూట్‌లో నడిచే ఒక బస్సు యీనెల 18వ తేదీ వుదయం యిక్కడి సమీపములో ప్రమాదానికి గురియైనది. దానిలో వున్న ప్రయాణీకులలో ఇద్దరు ప్రమాదము వల్ల మృతిచెందారని మరికొంత మందికి తీవ్రమైన గాయాలు తగిలాయని తెలుస్తున్నది. స్థానిక పోలీసులు ఈ సంఘటనను గురించి దర్యాప్తు చేస్తున్నారు.

సమితికి ఆర్థిక విషమ పరిస్థితి: జఫ్రిల్లా వెల్లడి

న్యూయార్కు, మే 20

ఐక్యరాజ్యసమితి ఎదుర్కొంటున్న ఆర్థిక విషమ పరిస్థితిని ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక సమావేశంలో పరిష్కరించనిచో సమితి ఇబ్బందులకు గురి కావడం అనివార్యమని ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ చెప్పారు.

"ఐక్యరాజ్యసమితి ఆర్థిక విషమపరిస్థితిని ఎదుర్కొంటున్నది. దాన్ని గురించి ఎట్టి అనుమానం లేదు. సత్వరమే ఒక పరిష్కారమార్గాన్ని కనిపెట్టకపోతే పరిస్థితి అతి విషమంగా పరిణమిస్తుంది" అని జఫ్రుల్లాఖాన్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

సమితిలోని సభ్యులు తమ బకాయలను చెల్లించేటట్టు ఐక్యరాజ్యసమితి చూడలేకపోవడంవల్లనే ఒక ఒప్పందానికి వచ్చేందుకుగాను ప్రత్యేక సమావేశం ఏర్పరచబడిందని జఫ్రుల్లాఖాన్ వివరించారు.

"ఆమోదయోగ్యమైన పరిష్కారం లా ఉండగలదో ప్రస్తుతం నేను చెప్పలేను" అన్నారాయన.

ఈ సమావేశంలో ఒక పరిష్కారం కనిపెట్టడానికి తాము తీవ్రతతో ఆతురత పడుతున్నామని ఆయన అన్నారు.

రెండు సంవత్సరాలు బకాయలు చెల్లించని సోవియట్ యూనియన్ అసెంబ్లీలో తన వోటును పోగొట్టుకుంటుందా అని అడిగిన ప్రశ్నకు జఫ్రుల్లాఖాన్ సమాధానమిస్తూ దీనికి ఒక ప్రత్యేక దేశానికే అది వర్తించదని అన్నారు. "అసెంబ్లీ అభిప్రాయమేమిటో నాకు తెలియదు. కాని చార్టరు అలా పేర్కొంటున్నది" అన్నారాయన.

ఐక్యరాజ్యసమితిలో చైనా నామకేర్పు కోవడానికి తాను అనుకూలముగా ఉన్నారా అన్న ప్రశ్నకు ఆయన ఇలా అన్నారు:

"ఐక్యరాజ్య సమితిలో చైనాకు ప్రాతినిధ్యం వహించడానికి అర్హులు ఎవరన్నదే ప్రస్తుత సమస్య" కొరియా - ఇండియా దేశాలపై చైనా దురాక్రమణ సల్పిందా లేదా అన్న విషయంపై వ్యాఖ్యానించడానికి తాను సుముఖంగాలేనని సమితి ప్రెసిడెంట్ అన్నారు.

నేరడిగుంటలో రక్షణ నిధి వసూలు

(మా. వి)

భోగినేట, మే 20

యిక్కడికి 7 మైళ్ళదూరములో నున్న నేరడిగుంట గ్రామములో నేటి వరకు రక్షణనిధి రూ. 456 వసూలు చేసి తహసీలుకు సంపినట్లు పంచాయతీ కమిటీ అధ్యక్షులు శ్రీ సంగమేశ్వర్ తెలుపుచున్నారు. ఈ నిధి వసూళ్ళలో శ్రీ సంగమేశ్వర్‌తోపాటు గ్రామ ప్రముఖులుగూడ చాలకృషిచేసినారు

శ్రీ సంగమేశ్వర్‌గారు గ్రామాభివృద్ధికొరకు రేయింబవళ్ళు నిర్విరామ కృషిచేసి గ్రామములో మురికి కాలువలు తదితర గ్రామాభివృద్ధి పనులు చేసి, గ్రామ ప్రజలకు అనేక సౌకర్యములు కలుగచేసినారు. నిజాంసాగరు రోడ్డులో దంసానిపల్లి స్టేజీను డి తమ గ్రామానికి రోడ్డువేయించినారు. భోగినేట పంచాయతీ సమితిలో తమ గ్రామమును ఆదర్శగ్రామముగా రూపొందించి అందరి మన్ననలను అందుకొని బహుమతి పొందినారు.

భాగల్పూర్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని మృతి

పాట్నా, మే 21

పాట్నా నుండి భాగల్పూరు వెళ్లుచూ భాగల్పూరు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డాక్టర్ బి.ఆర్. మిశ్రా హృదయదలన మాగిబోయి చనిపోయారు. వీరివయస్సు 67 సంవత్సరాలు. భక్తియార్ పూర్‌వద్ద రైలులో వీరు దుర్మరణం పాలయినారు.

వీరిభౌతిక కాయం ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌లో పాట్నాకు తీసుకొనబడినది. శ్రీ మిశ్రాకు భార్య ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు కలరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సాంకేతిక విద్యాశాఖ: హైద్రాబాద్-(ఆం. ప్ర.)

* * *

1963-64 సం॥ రాష్ట్రంలోని జూనియర్ సాంకేతిక పాఠశాలలలో ప్రవేశము

ప్రకటన

ఇతరుమందు యీ పత్రికలో ప్రచురించిన ప్రకటనలోని కొంత భాగము సవరించి అట్టిదానిని ఇచ్చుట సంబంధమునకు మనగా జూనియర్ సాంకేతిక పాఠశాలలలో ప్రవేశమునకు అభ్యర్థులు ప్రవేశము వత్సరం జులై 1 వ తేది 13 సం॥ వయస్సు నిండియు 17 సం॥ కార్తీకమాసం పూర్తి అయినవారిగా దాన్ని మరియు ఇతరవిధముగా తరియున్నట్టి అభ్యర్థుల ప్రవేశములకు పరిశీలించబడును.

దరఖాస్తులు పంపుటకు ఆఖరి తేదీని 10-6-1963 కు పొడిగించనైనది.

హైదరాబాద్ } సాంకేతిక విద్యాశాఖాధికారి.

ప్రకటన

హైద్రాబాదు నగర్‌మహల్ (దోమల్‌గూడ)లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యాయామ విద్యాకళాశాలలో ప్రవేశాలు:

1. పట్టభద్రుల కొరకు ఒక విద్యాసంవత్సరపు డిప్లొమా కోర్సు మంజూరైన సీట్లు:- పురుషులకు, స్త్రీలకు కలిసి 40
2. ఇంటర్మీడియేటు, పి. యు. సి. ప్యాసైనవారు, సెకండరీ గ్రేడు లేక మెట్రిక్ పాసైనవారు మరియు ఇంటర్ చదువుతున్న అభ్యర్థుల కొరకు ఒక విద్యా సంవత్సరపు హయ్యర్ గ్రేడు సర్టిఫికెట్ కోర్సు మంజూరైన సీట్లు - పురుషులకు, స్త్రీలకు కలిసి 120. వసతినిబట్టి ప్రవేశాలు లభించవచ్చును.
3. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అభ్యర్థులకుమాత్రమే పై రెండు కోర్సులకు కూడా ట్యూషన్ ఫీజు తీసుకోరు.
4. హైయ్యర్ గ్రేడు, డిప్లొమా పైచదువు అభ్యర్థులకు వరుసగా నెలకు రు. 35/-, రు. 50/-ల చొప్పున స్టైపండ్ ఇవ్వబడును.
5. చేరిన ప్రతి అభ్యర్థి సెక్యూరిటీ, అగ్రిమెంటు పత్రాలపై సంతకం చేయాల్సి వుంటుంది.
6. ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు రష్యా మొదలగు అభ్యర్థులు సమ ఎన్నిక జరిగిన తరువాత మైగ్రేషన్ సర్టిఫికెటును దాఖలు చేయాల్సి వుంటుంది.
7. వసతినిబట్టి పురుషులకు హాస్టలు సౌకర్యాలు ఏర్పరచారు.
8. ఇంటర్వ్యూ, ప్రాక్టికల్ టెస్టుల ఆధారంగా అభ్యర్థులను చేర్చుకుంటారు.

1963 జూన్ 13, 14, 15 వ తేదీలలో ఈ ప్రాక్టికల్ టెస్టులు జరుగుతాయి. ఎన్నికచేసిన అభ్యర్థుల జాబితా కళాశాల నోటీసు బోర్డుపై ప్రకటిస్తారు. అభ్యర్థులకు టి. ఏ. డి. ఏ. లు చెల్లించరు. ఇతర వివరాలకు, దరఖాస్తుఫారాలకు కళాశాల కార్యాలయమునుండి 50 న. పై. లు (పోస్టు స్టాంపులలో కాదు.) లేక్కించి తెప్పించి తీసుకొనియున్నట్లయితే గాని పోస్టు ద్వారమును, నిర్దిష్టఫారాలలో దరఖాస్తులు పంపి రు. 2/- ల రిజిస్ట్రేషన్ ఫీజుతో సహా 1963 జూన్ నెలలోపల అంతరు పూర్వం గాని ప్రిన్సిపాల్‌కు దాఖలుచేయాలి.

అర్హత పొందిన అభ్యర్థులకు ఆ విషయం తెలియజేయబడును గి.

(మీర్ జావిద్ అలీ)

ప్రిన్సిపాల్,

ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్యాకళాశాల,

హైదరాబాదు- ఆంధ్రప్రదేశ్.

సైన్యంలో చేరి
మాతృభూమికి సేవచేసే
అవకాశం పొందండి

★

విద్యార్హతలనుబట్టి రేడియో ఇంజనీరు, ఎలక్ట్రీషియన్, యంత్ర పరికరాల మెకానిక్, మోటారు మెకానిక్, మోటారు డ్రైవరు, ఫిట్టరు, వెల్డర్, కార్పెంటర్, కమ్మరి, కళాయి పని, గుమాస్తా, స్టోర్‌మెన్, ఇతర నిష్ణులకోటి కార్మికులుగా సైన్యంలో చేరవచ్చు. సికింద్రాబాదులోని క్లబ్ రోడ్డులో 219 నెంబరు గృహంలో కొత్తగా రిక్రూటుమెంటు ఆఫీసును ప్రారంభించారు.

వారంలో ఏ రోజైనా ఉ॥ 8-00 గంటలనుంచి సాయంత్రం 6-00 గంటల వరకు ఆఫీసరు ఇన్చార్జి, క్యాప్టెన్ యన్. యస్. జంబోట్కర్‌ను సంప్రదించవచ్చు.

హాయిద్రాబాదు, రెడ్‌హిల్స్‌లోని కాన్సరు ఆసుపత్రిలోనూ, రేడియో సంస్థలోనూ రిక్రూటింగ్ కేంద్రాన్ని తాత్కాలిక సమాచార కేంద్రాన్ని నెలకొల్పడం జరుగుతుంది. ఈ కేంద్రంయూడా రోజూ ఉదయం 8-00 గంటలనుంచి పనిచేస్తుంది.

తమ వృత్తి పనివారికి సైన్యమే ఉచితంగా శిక్షణ ఇస్తుంది. అంతేగాక భోజనం, వసతి, దుస్తులు ఉచితంగా ఇవ్వబడతాయి. రెండు నెలల సెలవు, స్వస్థలానికి రాకపోకల ఖర్చు ఇవ్వబడతాయి. శిక్షణ కాలంలో యన్. యన్. సి. మెట్రిక్‌కి నెలకు రు. 77.50లు ఇతరులకు నెలకు రు. 62.50 చొప్పున ప్రారంభ వేతనం ఇవ్వబడుతుంది.

మాయా సబ్బు వాడిన మీకు ఆహ్లాదము కలుగును

మాయా

మృదువు మరియు
సమృద్ధియుగు
నురుగు నున్ని
తమగు
పరిమళముగల
మాయా

విశ్వోదప్రపంచాన్ని విశేషంగా ఆకర్షిస్తున్న వినూతన చిత్రం



అన్నపూర్ణావారి...

చదువుకున్న అమ్మాయిలు

నవయుగ

నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఏ.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు

దీపక్ హైద్రాబాదు — ఆటలు: 2-30, 6-00, 9-30.

అంజలి సికింద్రాబాదు — ఆటలు: 6-15 మరియు 9-30.

నేటి రాత్రి — నేటి రాత్రి

అనుపమ ఫిల్మ్స్:

ఈ డూ జోడూ

-: తెలుగు :-

నిర్మాత, దర్శకత్వం: తిలక్

సంగీతం: పెండ్యాల

★ జగ్గయ్య, జమున, గుమ్మడి, నరసింహరావు, చలం, సూర్యకాంతం, హేమలత, నూతలపాటి, రమణారెడ్డి, * ప్రొఫెసర్ నటి మరి మూల.

కమల్ - హైద్రాబాద్ రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు శ్రీరామా - వరంగల్ శ్రీప్రభాత్ - నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.



90మంది వీట్ కాంగ్ కమ్యూనిస్టు తిరుగుబాటుదారుల కాల్చివేత

సైగాన్, మే 20

రిడ్స్ మైదానానికి ఉత్తర దిశలో గతవారంలో ప్రభుత్వ దళాలు 90 మంది వీట్ కాంగ్ కమ్యూనిస్టు తిరుగుబాటు దారులను హతమార్చినట్లు దక్షిణ వియత్నాం ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

25 మంది వీట్ కాంగీయులను ప్రభుత్వదళాలు పట్టుకొన్నాయి. ఒక శిక్షణ కేంద్రాన్ని ధ్వంసం చేశాయి. ప్రభుత్వానికి చెందిన ఒకవ్యక్తి మరణించాడు. 21మందికి గాయాలు తగిలినవి.

న్యాసాలెండ్‌లో రాజ్యాంగం అమలు

లండన్, మే 20

దేశపరిపాలనాధికారాలన్నీ న్యాసాలెండ్ ప్రతినిధులకే లభించేటట్లు రాజ్యాంగం న్యాసాలెండ్‌లో అమలులోకి వచ్చినది. కిందటి నవంబరులో లండన్‌లో జరిగిన సమావేశంలో బ్రిటిష్ ప్రభుత్వప్రతినిధులూ, న్యాసాలెండ్ ప్రతినిధులూ ఆమోదించిన ఈ రాజ్యాంగం రెండు దశలలో అమలు జరిగినది. మొదటి దశ ఫిబ్రవరిలో అమలులోనికి వచ్చినది. పరిపాలనా నిర్వహణ మండలి యేర్పాటులోనూ, శాసన సభలోనూ మార్పులు వచ్చినవి. ప్రధాన మంత్రి ఆధ్వర్యాన మంత్రి మండలి ఏర్పడినది.

లండన్ సమావేశంలో అంగీకారం కుదిరిన మిగతా యేర్పాట్లనీ, మేలిన అమలు జరిగినవి. దేశ పరిపాలనాధికారం లభించినది. అయితే ఆర్థికవ్యవహారాలూ, ఉద్యోగులూ, శాంతిభద్రతల విషయంలో గవర్నరుకు కొన్ని ప్రత్యేకాధికారములుంటవి.

గవర్నరు అధికారాలలోమరికొన్ని మార్పులు వచ్చినవి. ప్రజాక్షేమ దృష్ట్యా అవసరమని భావించితే కార్యనిర్వహణ మండలిని సంప్రదించకుండా నిర్ణయాలు చేసే అధికారం పూర్వం గవర్నరుకు ఉండేది. ఇప్పుడు అట్లు కాదు. ప్రత్యేకాధికారాలు వర్తించే అంశాలు వినా మిగతా అన్ని వ్యవహారాలలోనూ మంత్రి మండలిని గవర్నరు సంప్రదించి తదనుగుణముగా మాత్రమే వ్యవహరించాలి.

సర్వ సేవాసంఘ సమితి సభ్యులు: ప్రభాకర్జీ ప్రకటన

హైదరాబాదు, మే 20

ప్రజలు- ఎక్కడికక్కడ- స్థానికచొరవతో, సమష్టిగా పరిశోధయుక్తమైన కార్యక్రమాలను, ప్రధానముగా స్థానిక వనరులను వినియోగించుట ద్వారా నిర్వహించుకో గలిగినప్పుడే, నిజంగా పెద్దపెట్టున పరిజాభ్యుదయ కార్యాలు కొనసాగేవి.

పరిధమదశకలోను, పెద్దపెద్ద ప్రాజెక్టుల విషయంలోను కేంద్రీకృత విధానము అవశ్యం. అయితే ఆ పద్ధతిని అన్ని పనులకు, ఎల్లకాలం వర్తింపజేయచూచుట అనర్థదాయకం. ఈ విధానంలో స్థానిక శక్తులు సంపూర్ణముగా వినియోగించబడవు. ఇందు రాగద్వేషాలకు, పక్షపాతాలకు, నిరాకుశత్వానికి, ఇంకా ఎన్నెన్నో లోపాలకు అవకాశమున్నాయి. అందుచేతనే నిజమైన ప్రజాస్వామ్యవాదులంతావికేంద్రీకరణను వాంఛిస్తారు. స్థానిక నాయకత్వం అభివృద్ధిచేంది, స్థానికంగా ప్రజాశక్తులను సంఘటిత పరచి, ఆయా ప్రాంతాల ప్రధాన సమస్యలను సమష్టి యత్నంద్వారా సాధించుకునేటట్లు ప్రోత్సహిస్తారు.

విజ్ఞులెల్లరు, హర్షించే ఈ విధానాన్ని రాజనీతిజ్ఞులుఎంతోకాలంనుండి అమలులోకి రావాలనిప్రబోధం, ప్రచారము చేస్తున్న ఈ ఉత్తమ పద్ధతిని- "63 ఏప్రిల్ 26 నుండి 2 మే వరకు ఆరాబాగ్- పశ్చిమ బెంగాల్ లో-జరిగిన సర్వసేవాసంఘ" సమావేశము- వివిధ దృక్కోణాల నుండి వివరముగా చర్చించి, వెంటనే వీలయినన్ని జిల్లాలలో అనుభవపూర్వక ద్వారా పరిశోధించాలని నిర్ణయించారు. ఈకార్యక్రమాన్ని "అగ్రసైజ్" చేయుటకు, "గైడ్" చేయుటకు దత్తోబా, రాధాకృష్ణులను, నన్ను సభ్యులుగా ఒక ఉపసంఘమును ఏర్పరచారు.

ఒకవైపున ఉద్యమ లక్ష్యము, కార్యక్షేత్రం విశ్వవ్యాప్తితం కావాలని వెల్లడించడం మరోవైపున ఎక్కడికక్కడ స్వంతచొరవతో. స్థానికశక్తుల సమన్వయకృషి ద్వారా ప్రజాకార్యక్రమాలను సాగించాలని నిర్ణయించుట గమనించతగ్గ విషయాలు. వివిధనిర్మాణ సంస్థలను సమన్వయ పర్చుటేగాక, ఇతరతాత్విక, రాజకీయ, సాంఘికాది సంస్థలలో ఉన్నవారిని, ఏసంస్థలలోను లేనివారిని సహితం, సర్వోదయ మిత్రమండలి అనెడి సువిశాల ప్రజావేదికపై సంఘటిత పరచి ప్రజాసమస్యలను పరిష్కరించ ఉద్దేశింపబడెను.

పౌరక దృష్టులు వేటికి ప్రజలు అనుకూలురుగాలేరు. మత, రాజకీయాది విద్వేషాలను రెచ్చగొట్టుటను జనసామాన్యం హర్షించుటలేదు. సమైక్యత సహకారభావాలకే నేడు సుముఖత్వము కనిపిస్తుంది. ఈ సత్యాన్ని గుర్తించి నాయకులు, కార్యకర్తలు, చైతన్యవంతులైన ప్రజలు ముందుకు వచ్చి ప్రజాబాహుళ్యాన్ని చైతన్యవంతులనుచేసి సంఘటితపరచి అభ్యుదయ సంఖ్యాకులకు అనుకూలమైన కార్యక్రమాలను, సహృదయతతో సత్వరం సాగించి ఆదర్శప్రాయాలు కావాలి.

పెట్టుబడి హెచ్చింపునకై 5కంపెనీలకు అనుమతి

ఆంధ్రప్రదేశ్‌లో "ఎ.కె. నిమెంట్స్ లిమిటెడ్‌కు"

న్యూఢిల్లీ, మే 20

మొత్తం రూ. 9.65 కోట్ల పెట్టుబడిని సమకూర్చుకునేందుకు వాటాలు జారీ చేయడానికిగాను అయిదు కంపెనీలకు భారత ప్రభుత్వం అనుమతి నిచ్చింది. వాటిలో రెండు కొత్తకంపెనీలు. ఈ పెట్టుబడిని సమకూర్చుకునేందుకు యీ కంపెనీలన్నిటికీ ఒక ఏడాది గడువు యివ్వబడి ది.

కొత్తగా ఏర్పడనున్న రెండు కంపెనీలలోనూ ఒకటి ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పతలపెట్టబడి ది. దానిపేరు ఎ.కె. నిమెంట్స్ లిమిటెడ్, మొత్తం రూ. 1న్నరకోట్ల మూలధనం సమకూర్చుకునేందుకు వందరూపాయల విలువైన వాటాలు జారీచేయడానికి యీ కంపెనీకి అనుమతి యివ్వబడింది. తక్కిన నాలుగు కంపెనీల పేర్లు, అవి సమకూర్చుకునే పెట్టుబడి వివరాలు యివి:

1. హిందూస్థాన్ ఆల్యూమినియం కార్పొరేషన్ లిమిటెడ్-రూ.4కోట్లు. 2. హిందూస్థాన్ పోటాషెట్స్ లిమిటెడ్-రూ. 3 కోట్లు. 3. ది ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఒరిస్సా లిమిటెడ్, భువనేశ్వర్-రూ. 1 కోటి. 4. టటిస్ ఎలివేటర్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, బొంబాయి- రూ. 15 లక్షలు.

నిర్బంధ ప్రాథమిక విద్యపై తృతీయ జాతీయ గోష్ఠి

హైదరాబాదులో ఈనెల 27వ తేదీనుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, మే 20

నిర్బంధప్రాథమికవిద్యపై తృతీయ జాతీయగోష్ఠి ఈనెల 27వ తేదీనుంచి జూన్ 2వరకు హైదరాబాదులో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి శ్రీ పి.వి.జి. రాజు ఈ గోష్ఠిని ప్రారంభిస్తారు. కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఉపమంత్రి డాక్టరు (శ్రీమతి) డి.ఎస్. సౌందరం రామచంద్రన్ కూడా ఈ గోష్ఠికి హాజరవుతారు.

ఈ గోష్ఠిలో నిర్బంధ ప్రాథమిక విద్యకు సంబంధించిన తృతీయ పంచవర్ష ప్రణాళికద్వారా మొదటి మూడు సంవత్సరాలలో సాధించిన అభివృద్ధిని సమీక్షించడమేకాక మొత్తం ప్రణాళిక యొక్క సవరించిన లక్ష్యాలకు అంచనాలు తయారుచేస్తారు. ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ విషయమై నియమితమైన పరిశీలన బృందం చేసిన సిఫారసులను పరిశీలించి, భారతదేశములో ఉపాధ్యాయ శిక్షణాపరికరాలను పెంపొందింపచేయ్యడానికి ఒక ప్రణాళిక రూపొందిస్తారు. భారతదేశములో ప్రాథమిక విద్యాభివృద్ధి నిమిత్తము కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ రూపొందించిన ముసాయిదా ప్రణాళికను పరిశీలించి దేశములో ప్రతిరాష్ట్రానికీ, కేంద్రపాలిత ప్రాంతాలకూ ఇటువంటి ప్రణాళికలను రూపొందించడానికి ప్రాతిపదిక సమకూరుస్తారు.

నిర్బంధ ప్రాథమిక విద్యపై మొట్ట మొదటి జాతీయగోష్ఠి 1961లో ఢిల్లీలోనూ, ద్వితీయగోష్ఠి 1961లో పట్నాలోనూ జరిగాయి.

సైన్సు పట్టభద్రులస్థానే డిప్లొమా హోల్డర్లు

సమర్థతతో తమ ఉద్యోగాల నిర్వహించగలరని నిరూపణ

న్యూఢిల్లీ, మే 20

సమర్థత మరియు ఉత్పత్తికి భంగం రాకుండా సైన్సు పట్టభద్రుల స్థానే డిప్లొమా హోల్డర్లు పని చేయగలరని ఈమధ్య జరిగిన పరిశోధనలవల్ల స్పష్టమైనదని హోంమంత్రిత్వశాఖ ప్రకటన ఒకటి తెలుపుతున్నది.

ఈ ఫలితాల దృష్ట్యా వివిధ మంత్రిత్వశాఖలకు గల సైన్సు పట్టభద్రుల అవసరాల డిప్లొమా హోల్డర్లద్వారా పూర్తిచేయడానికి నిర్ణయింపబడినది. సాంకేతిక అంగముల కమిటి ప్రొఫెసర్ ఖాకర్ ఆధ్వర్యాన సాంకేతిక శిక్షణ పథకాలు వాని విస్తరణ గూర్చి పరిశీలిస్తున్నది. క్రాఫ్ట్స్‌మెన్ లాంటి వారికయి ఆరు నెలల కోర్సు ప్రవేశపెట్టబడినది. ఇదే విధంగా వైర్‌లెస్ ఆపరేట్లకయి మూడు నెలల కోర్సు రేడియో మెకానిక్‌లకయి ఆరు నెలల కోర్సు ప్రవేశపెట్టబడినది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సలహా సంఘం

హైదరాబాదు, మే 20

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహార, వ్యవసాయ శాఖ కార్యదర్శి లేదా ఆయన నామినేటు చేసిన వ్యక్తిని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సలహా సంఘము అధికారిక సభ్యుడుగా వుండటానికి ఉత్తర్వు చేసింది. ఈ సంఘము సంవత్సరానికి రెండుసార్లు సమావేశం కావాలని కూడా ప్రభుత్వం ఆదేశించి ది.

మనదేశంలో సమాజ వికాస కృషి

దేశప్రజలము దు ఇప్పుడు రెండు నివేదికలు ఉన్నాయి. వీనిలో ఒకటి మన దేశంలో సమాజాభివృద్ధి కార్యక్రమాలకి సంబంధించినది, రెండవది చైనాతో వ్యవసాయోత్పత్తులను గురించినది. ఈ నివేదికలు శ్రద్ధగా చదవగా రెండంశాలు నాకు స్పష్టంగా గోచరించాయి. ఉభయదేశాలలోనూ ఎదుర్కొనవలసి వచ్చే సమస్యల్లోగల సామ్యం మొదటిది. ఇక రెండవది, ఈ సమస్యా పరిష్కారానికి ఉభయులమూ అనుసరించే వైఖరిలో కనిపించే వైరుధ్యం. వ్యవసాయోత్పత్తులను అధికం చేసి ప్రజల జీవన ప్రమాణాలు వృద్ధి చేయడంలో ఈ ఉభయదేశాల్లోనూ ఎవరు ఎక్కువగాసఫలీకృతులయ్యారు. మనమా లేక చైనాయా? ఈ లక్ష్య సాధనను ఉభయదేశాలూ అనుసరించే విధానాలు పరిశీలిస్తే, ఈ ప్రశ్నకు సమాధానం వేరే చెప్పనక్కర లేదు. ముందుగా మనం అనుసరించే పద్ధతి పరిశీలిద్దాం. మన దేశములో సమాజాభివృద్ధి ప్రణాళికలను 1952వ సంవత్సరం ఆరంభించాం. ఈ ప్రణాళికల్లోని ప్రధానాంశాలు అందరికీ తెలిసినవే. గ్రామాలకి రోడ్లు వేయడమూ ఎరువులూ, మేలిరకవిత్తనాలుసప్లయి చేయడం. కంపోస్టు గోతులు త్రవ్వడము, మొక్కలు పాతడం, మేలిజాతి పశుసంపద వృద్ధిచేసేందుకయి కీలక గ్రామాలు ఏర్పాటుచేయడం, గ్రామీణ జీవనంలోని వివిధ రంగాలలోనూ సహకార సంస్థలు నెలకొల్పడం-గ్రామాలలోపాఠశాలలు నెలకొల్పిపారిశుద్ధ్య సౌకర్యాలు ఏర్పాటుచేసి, రైతుల తగాదాలు పరిష్కరించడంవంటి గ్రామీణ వ్యవహారాలు చూసేందుకుగాను పంచాయతీలు పునరుద్ధరించడం మొదలయిన గ్రామాభ్యుదయ కార్యక్రమాలు నిర్వర్తించే దుకు ఏర్పాటైనవే సమాజాభివృద్ధి ప్రణాళికలు.

ఈ కార్యక్రమం ఇప్పుడు దేశము అంతటా అమలు జరుగుతోంది. ఎంత సదేహదృష్టితో చూసే వారయినప్పటికీ ఈ ప్రాజెక్టులవల్ల కొన్నికోట్ల ఫలితాలు సాధించగలిగామన్న సంగతినీ కాదనలేరు. సమాజాభివృద్ధి ప్రణాళికలు ఆరంభించిన ఈ పదకొండేళ్ళలోనూ అంతకితం 50 యేళ్ళలోనూ జరిగిన అభివృద్ధికంటె ఎక్కువ ఫలితాలు సాధించగలిగామన్న సంగతి అందరూ ఒప్పుకుంటారు. అనప్పటికీ చాలా మందకొడిగా అభివృద్ధి జరుగుతోందని తీవ్రంగా విమర్శించేవారు చాలామందే ఉన్నారు. వారివిధంగా స్వేచ్ఛగా విమర్శించగలడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి మనం సాధించిన ఫలితాలను గురించిఎప్పుడూఅబద్ధాలుచెప్పిబ్రహ్మాండమైన కృషి జరిగినట్టు గోరంతలు కొండంతలు చేయకపోవటం. రెండవది ఈ ప్రణాళికలను అమలుజరిపేబాధ్యత వహించేవారే తమ చర్యలను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నించకపోవడం. ఇటువంటి విమర్శలపట్ల సమాజాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ ఎస్.కె. డే అనుసరించే వైఖరి ఎలాఉంటుందంటే-మీరుచెప్పేది బాగానే ఉంది. ఇప్పుడు మనం అంతాకలిసి పరిస్థితులు బాగుచేద్దాం"-అనే ధోరణిలో మాట్లాడతా రెప్పుడూ.

ఇహ చైనాలో పరిస్థితి పరిశీలిద్దాం. మన సమాజాభివృద్ధి ప్రణాళికలవంటి వాటిని వారు కమ్యూన్లనే పేరుతో వ్యవహరిస్తారు, 1958వ సంవత్సరం వేసంగిలో బ్రహ్మాండమైన ప్రచారంతో ఈ కమ్యూన్‌లు ఆరంభించారు చైనావారు. కొన్నినెలల్లో 26 వేల కమ్యూనులు ఏర్పాటయ్యాయి. అన్నలన్నింటినీ సమష్టిగా అనుభవించే ఆనంద నిలయాలుగా వీటిని అభివర్ణించారుచైనా ప్రచారకులు. ఆ సంవత్సరం ఆఖరినే ఈ ప్రయోగంవల్ల బ్రహ్మాండమయిన విజయం సాధించగలిగినట్లు ప్రకటించారు. వ్యవసాయోత్పత్తి యెన్నడూ లేనంత ఎక్కువయినట్లు చెప్పబడింది. కొత్తరకపుసేద్యపువిధానాలు అనుసరించడంవల్ల ఆ కిందటి సంవత్సరం జరిగిన ఉత్పత్తికి రెండు రెట్లు అంటే 37న్నర కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు పండిందగలిగినట్లు పెకింగ్ రేడియో ప్రచారం చేసింది. ఆ మరుసటి సంవత్సరము అత్యాశతో 52న్నర కోట్ల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. చైనావారు విజయగర్వంతో రష్యాను కూడా అధిగమించేయడం ఆరంభించారు. రష్యా స్పుత్నికులు సంపగానే "సరా" మేము వ్యావసాయిక స్పుత్నికులు వదలి పెడుతున్నాం చూసుకోండి "మాతాకా" అని డప్పులు కొట్టడం ఆరంభించారు చైనా ప్రచారకులు. అదేవిధంగా దేశములో పేర్వేరు కొలుములోనూ, విపరీతంగా ఇనుమూ, ఉక్కు తయారవుతోందని కూడా వారు ప్రచారము చేశారు. నిజానికి 1959-1960 సంవత్సరాలలో ఎంత ఉత్పత్తి జరిగిందో ఎవరికీ తెలియదు, తెలియడానికి కాని 1961వ సంవత్సరంతో చైనావారు పెట్టుబడిదారీ దేశాలముంచి 55 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకున్న సంగతి గమనిస్తే చైనావారు చేసుకునే ప్రచారం ఎంతవరకు యథార్థమో విదితమవుతుంది. కేవలం ఆహారధాన్యాలేకాదు; కూరగాయలనించి 7 లక్షల టన్నుల పచారా తెప్పించుకున్నారు. మిగతా దేశాలనించి పెద్ద ఎత్తున పాలపొడిని కూడా దిగుమతి చేసుకున్నారు. వీటన్నిటికీ చైనా ప్రభుత్వం 24 కోట్ల డాలర్లు వెచ్చించవలసి వచ్చిందంటే వ్యావసాయిక స్పుత్నిక్‌ల మహాత్మ్యం ఏమిటో తెల్లమవుతుంది. ఒకవైపున విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటూ ప్రజలను వన్యఫలాలూ, మొక్కలూ అడవి ధాన్యమూ తినవలసిందిగా పెద్ద ఎత్తున ప్రచారం సాగించారు. ఒకప్పుడు చైనాకు ధాన్యపు గిడ్డంగిగా భాసించిన "సెచువాన్" రాష్ట్రంలో ప్రజల నినాదం "రాళ్లు తిని బతకండి" అని.

ఈ పరిణామాల ఫలితం ఏమిటి? గ్రామాలలో ఏర్పాటుచేసిన కొలుములు మూసివేశారు. సమష్టి యాజమాన్యంలోకి తీసుకున్న ఆస్తులను అసలు ఆసాములకి అప్పగించివేశారు. చిట్టచివరికి రైతులు యీ నూతన ప్రయోగం హర్షించలేదని ఒప్పుకోక తప్పలేదు. 1958 లో అపూర్వమైన ఉత్పత్తి జరిగినట్టు చెప్పిన మాటలేమైనాయి? ఆనాడు చెప్పినవన్నీ దొంగ లెక్కలేనని తేలిపోయింది. ప్రతివారూ ఉన్నదానికి పదింతలూ, నూరింతలూ కల్పించి చెప్పడమే దేశభక్తి అని అనుకోవడంవల్ల వచ్చిన ముప్పు అది. ఆ సంవత్సరం జరిగిన ఆహారధాన్యాల ఉత్పత్తి 37 న్నర కోట్ల టన్నులు కాదనీ, 25 కోట్ల టన్నులు మాత్రమే నని చివరకు ఒప్పుకున్నారు. మిగతా 12న్నర కోట్ల టన్నులూ లెక్కపొరపాటట. దుక్కి ఇనుము ఉత్పత్తి విషయంలో కూడా ఇటువంటి లెక్కపొరపాట్లే ఉన్నట్లు దరిమిలా వెల్లడి అయింది. అంటే చైనా బ్రహ్మాండముగా ప్రచారం చేసిన వ్యావసాయిక స్పుత్నిక్‌లు చెమ్ముకున్న తారాజువ్వలాగా నేలకూలాయన్నమాట. చైనా దేశపు ప్రణాళికలమంత్రి "లిపూఛున్" 1961 వ సంవత్సరం ఆగస్టు నెలలో ఈ స్పుత్నిక్‌ల వైఫల్యానికి రెండు కారణాలు పేర్కొన్నారు. తప్పుడు లెక్కలు ఇవ్వడమూ, విమర్శలు ఆమోదించకపోవడమూ ఇందు కారణాలని వాపోయారు ఆయన.

మనం మాత్రం సమాజాభివృద్ధి ప్రణాళికల విషయంలో ఇటువంటి పొరపాట్లు ఇదివరలో చేయలేదు. ఇకముందు చేయబోము కూడా.

స్థానికవార్తలు

శ్రీమద్భాగవత సప్తాహ జ్ఞాన యజ్ఞం స్వస్తి శ్రీ శోభకృన్నామసంవత్సర జ్యేష్ఠ శు॥ 5 ఇందువాసరం (27-5-1963) మొదలు శ్రీమద్భాగవతసప్తాహ జ్ఞానయజ్ఞ మహోత్సవము ప్రతిదినము ఉదయం గం॥ 6-30 నుండి 11-30వరకు సాయంకాలము గం॥ 2 నుండి 7 వరకు, చిక్కడపల్లిలో 1-3-540 /1 నంబరుగృహం ఆవరణమున "పౌరాణిక శిరోమణి" శ్రీమ గిపూడి సుబ్రహ్మణ్య శాస్త్రుల వారిచే సప్తాహ్నిక దీక్షగా జరుపబడును. ది.25,26 మే తేదీలలో మధ్యాహ్నము గం॥ 3 నుండి 6 వరకు శ్రీమద్భాగవతమాహాత్మ్యము ప్రవచనము చేయబడును. ప్రతిరోజూ ప్రభాత సేవ. మహాన్యాసపూర్వక రుద్రాభిషేకము, భాగవత పారాయణము త్రికాలములందు సహస్రనామార్చన, సంకీర్తనము జరుగును. జూన్ 1 వతేదీన రుక్మిణీ కళ్యాణము 3 వ తేదీన అవభృథము సన్మానము. శ్రీ నాగరాజు సుబ్బారావుగారి తరంగ నృత్య కాలక్షేపము ఉన్నవి.

ప్రముఖ చిత్ర కారులు శ్రీ బదినారాయణ్ చిత్రించినచిత్రకళోత్సవాల ప్రదర్శనానికి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. గుప్త నేడు సాయంత్రం 6 గంటలకు రవీంద్రభారతిలో ప్రారంభోత్సవం చేస్తారు. ఈ ఎగ్జిబిషన్ యీ నెల 26 వరకు రోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు తెరచి వుంచబడుతుంది.

ఫిలింఫేడిరేషనుకు చెందిన "పట్టబన్ గయీ సోనా" అనే పూర్తి నిడివిగల డాక్యుమెంటరీ చలన చిత్రం నేడు సాయంత్రం 6-30లకు నారాయణగూడా వై. యం. సి. ఏ, ఆడిటోరియంలో ప్రదర్శించబడుతుంది.

"రోషన్ ఖానం కేసు విచారణ

(మొదటిపేజీ తరువాయి)

వాళ్లు చెప్పినమేరకు చాంద్ మియా కూడా రాత్రిఅక్కడేఉండిపోయాడు.

మర్నాడు ఉదయం సాస్తాపూరి చేసుకొని టాక్సీలో గోషామహాల్ దేవాలయానికి వెళ్లారు. అక్కడోపావు గంట ఆగినాక మోజంజాహిమార్కెటుకు టాక్సీని డ్రైవర్ తీసుకుపొమ్మన్నాడు. అందరూఅక్కడదిగి వెళ్తూమళ్ళీ తాముపచ్చేదాకా ఉండవలసిందనిచెప్పి తిరిగి సాయంత్రం 4గంటలకువచ్చారు. అక్కడనుండి యూనివర్సిటీ-ఉప్పల్-పీర్జాదాగూడాలకు టాక్సీలో వెళ్లారు. అక్కడ డ్రైవర్ ఒకచోట కారునాపించి ఒకగేటువద్దకు వెళ్ళి ప్రధాన ముద్దాయి శ్రీరామచంద్రసింగ్‌తో తిరిగి వచ్చాడు; ఏవో మాట్లాడుకున్నారు. రామచంద్రసింగ్ డ్రైవర్‌కు వంద రూపాయల నోటునిచ్చాడు. అక్కడినుండి టాక్సీలో నల్గురూ సికింద్రాబాదు వెళ్లారు, ఉప్పల్ వెళ్తూ దారిలో వార్‌సాకా వద్ద కారులో 10 లిటర్ల పెట్రోలు పోయించుకున్నారు. వంద రూపాయల నోటు మార్చి చిల్లర తీసుకున్నారు. టాక్సీ బోయిగూడా కల్లు కాంపౌండువద్దకు వచ్చేసరికి డ్రైవర్ టాక్సీని కాంపౌండులో పలికి పోనిచ్చి మళ్ళీ అక్కడను డి గోషామహాల్ దేవాలయానికి పోనిచ్చాడు. అక్కడినుండి రాత్రి 7 గంటలకు మోజంజాహిమార్కెటు వైపు కారు నడిపిస్తూ డ్రైవర్ తమ సేట్ భార్య వెళ్ళిపోతున్నదనీ బలవంతానైనా ఆమెను భర్త ఇంటికి చేర్చాలనీ చాంద్‌మియాతో ప్రస్తావించాడు. ఎగ్జిబిషన్ గేటువద్దకు వచ్చేసరికి కారును మళ్ళించి నెమ్మదిగా నడపాలనిచెప్పి డ్రైవర్, అలీ పహిల్వాను లు కారుదిగి నడుస్తున్నారు. ఇద్దరు స్త్రీలు, పిల్లలు కనిపించారు. వారివెంట వారు నడిచారు. సర్వర్ కారు తలుపు తెరిచిఉంచాడు. డ్రైవర్, అలీపహిల్వాన్‌లు ఆ ఇద్దరు స్త్రీలలో పొడుగ్గా ఉన్నామెను బలవంతాన కారులోకి త్రోసి కారు వేగంగాపోనిమ్మన్నారు. ఆమె కేకలువేస్తుంటే నోరు మూశారు. ఫీల్ఖానా, కాచిగూడా, యూనివర్సిటీరోడ్‌ల మీదుగా పీర్జాదాగూడాకు కారు పోనిమ్మన్నారు. గోలచేస్తే చంపుతామని ఆ స్త్రీకి కత్తిచూపించారు. చాంద్ మియా కూడా ఏమిటీ బలవంతము అనగా తోక్యం కలిపించుకోవద్దనీ దారిలో పక్కిమముగా తీసుకు వెళ్లక పోలీసు స్టేషన్ వైపు తీసుకువెళ్ళితే చంపేస్తామనీ బెదిరించారు. మునుపు రాంచంద్రసింగ్ కలిసిన చోటికి వెళ్ళి డ్రైవర్ దిగి వెళ్ళివచ్చి సేఠ్ బావుళీవద్దకువస్తామన్నారనిచెప్పి కారునెక్కి మూడుగుడిసెలున్న ఒక కాళీస్థలానికి పోనిచ్చారు. అందరూ దిగి ఆ స్త్రీని కూడా ఒక గుడిసెలోకి తీసుకుపోయారు. డ్రైవర్ మళ్ళీ వచ్చి కారులో రాంచంద్రసింగ్ యింటికి వెళ్లాడు. టాక్సీఫేర్ క్రింద రు. 70 ఇచ్చారు. చాంద్‌మియా వెంటనే అఫ్‌జల్‌గంజ్ టాక్సీస్టాండుకు వచ్చాడు. పోలీసులు టాక్సీస్టాండువద్ద చాంద్ మియాను ఆపి అడిగి నప్పుడే అన్నీ చెప్పాడు. పోలీసులుశకటులో గుడిసెల వద్దకు పోయారు. అప్పటికే పోలీసులు చుట్టుముట్టి ఉన్నారు. ఆ స్త్రీని కాపాడి ముద్దాయిల్ని అరెస్టు చేశారు. పోలీసులుఒక్కటే వాబ్నూలంచాంద్ మియా ఇచ్చారు. తెల్లకాగితమీద వారేమీ సంతకం పెట్టించుకోలేదని తెలిపాడు.

వివాహములకు నూతన స్టాక్

బనారస్ చీరెలు, ఫ్యాన్సీ దుస్తులు, బుమ్‌షర్టింగ్,

నాణ్యమైన వస్త్రము- సరసమైన ధరలు

హన్సరాజ్ మంగీలాల్

క్లాత్ మర్చంట్

A. A. పత్తర్‌గట్టి. ఫోన్: 48671, హైదరాబాద్

భరణీ పిక్చర్స్

చలనచిత్రోత్సవం

రాహత్ మహల్

ముషీరాబాద్, హైదరాబాద్.

ఆటలు: 6-00 మరియు 9-30.

నేడు

చింతామణి

విప్రనారాయణ రేపు, ఎల్లుండి.

— సవయుగ.

నేటి రాత్రి నేటి రాత్రి

బి. ఆర్. ఫిలిమ్స్:

గుమ్‌రాహ్

నిర్మాత, దర్శకుడు: బి. ఆర్. ఛోప్రా. సంగీత: రవి.

తా: అశోక్‌కుమార్, మాలాసిన్హా, సునిల్‌దత్, శశికళ, నానాపాల్సీకర్.

నిరాశపరచక వెంటనే మీసీట్లు బుక్ చేసుకోండి.

దిల్‌షాద్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 3ఆటలు: 3-15, 6-30, 9-30.

ఉచిత ప్రవేశములు లేవు.

మరియు గుల్జార్ — బారంబాబ్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

4 వ సంయుక్త వారం!

వాల్టా ప్రొడక్షన్స్:

పరువు ప్రతిష్ఠ

కథ స్క్రీన్ ప్లే డైరెక్షన్: మానాపురం అప్పారావు.

సంగీత: పెండ్యాల నాగేశ్వరరావు.

సాగర్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు లక్ష్మి- వరంగల్ — ప్రభాత్- ఖమ్మంమెట్టు

—వాణీ రిలీజ్.

24-5-63 శుక్రవారం మ॥12-30కు విడుదల

ఎ. జి. ఫిలిమ్స్ అపరాధ పరిశోధక చిత్రం

'ఏక్ రాజ్'

తా॥ జమున, కిషోర్‌కుమార్, ప్రాణ్, ఆగా, మదన్‌పురి, టుర్‌టుల్, లలితాపవార్.

దర్శకత్వం: శక్తి సామంత్

సంగీతం: లతిఫ్: చిత్రగుప్త్ మజ్రూ

ఒకేప్రదర్శనం

ప్యాలెస్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల

విజయపత్తముగా నడుస్తున్న ఉత్తమ చిత్రం.

50 రోజు బసంత్-నటరాజ్ హైదరాబాద్ సికింద్రాబాద్

లవకుశ

ఎస్వీఆర్-సావిత్రి-నాగయ్య-సెయిగల్

ప్రతిరోజూ 3 ఆటలు 2 గం. 6 గం. 9.45 గం.

500 అడుగుల ఎత్తు హోటలులో విందు

లండన్, మే 20

లండన్ నగరమంతా చూడకలగడానికి వీలుగా హోటలున్న భవనము నెమ్మదినెమ్మదిగా 6 నిమిషాల కొకసారిపరిభ్రమించుతూఉంటుంది. ఈవేసవిలో లండను నగరము చూసేందుకు వెళ్ళేవారూ, నగర వాసులూ 500 అడుగుల ఎత్తున ఉండే ఈ ఫలహారశాలలో విందారగించవచ్చు. ఒక్కొక్కసారి 100 మంది విందారగించడానికి వీలయ్యే ఈ ఫలాహారశాల 620 అడుగుల ఎత్తు రేడియో టవరులో ఉంటుంది. బ్రిటిష్ పోస్టాఫీసుకోసము ఈ రేడియో టవరును నిర్మించుతున్నారు.

లండను నగరములో ఆకాశము నూరి పొతున్నది. సెయింట్ పాల్ కేథీడల్ లండను నగరము అంతటిలో ఎత్తయిన భవనమని ఇంతవరకూ అనుకునేవారు- అంతకంటె ఎత్తయిన భవనాలు ఇప్పుడు చాలా ఉన్నవి. ఇంకా కొన్ని నిర్మాణములో ఉన్నవి. ఆకాశాన్నంటే ఈభవనాలు బ్రిటిష్ పోస్టాఫీస్‌కు ఒక సమస్య అయినది. రేడియో టెలివిజన్, టెలిఫోన్ తీగెలకు అవరోధంగా పరిణమించినవి ఈ భవనాలు. ఈ అవరోధాల నివారణకు లండన్ నగరం మధ్యలో మ్యూజియమ్ టెలిఫోన్ ప్రక్కన ఈ రేడియో టవర్‌ను నిర్మించుతున్నారు.

టెలివిజన్, టెలిఫోన్లకు అవసరమయ్యే మైక్రోవేవ్స్‌ను స్వీకరించి ప్రసారం చేస్తుంది ఈ టవరు- మ్యూజియమ్ టెలిఫోను విస్తరణ భాగమూ. కాల్ బెయిల్ బార్, టి. బానర్, వంటశాల కూడా ఉంటవి. ప్రవేశరుసుము 2 షి 6 పెన్నీలు.

24-5-63 శుక్రవారం మ॥12-30కు విడుదల

ఎ. జి. ఫిలిమ్స్ అపరాధ పరిశోధక చిత్రం

'ఏక్ రాజ్'